


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

వైయస్ఆర్ కడప మరియు అన్నమయ్యజిల్లా

పేజీలు - 08

మంగళవారం 20 జనవరి 2026


### ధ్వజారోహణంతో ప్రారంభమైన దేవుని కడప

## శ్రీ లక్ష్మీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు



**కడప క్రైమ్, మేజర్‌న్యూస్:** కడప నగరంలోని దేవుని కడపలోని శ్రీ లక్ష్మీవేంకటేశ్వరస్వామివారి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు సోమవారం ఉదయం ధ్వజారోహణంతో శాస్త్రోక్తంగా ప్రారంభమయ్యాయి. ముందుగా శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఉత్సవమూర్తులు, గరుడ ధ్వజపటాన్ని ఆలయ ప్రదక్షిణగా తీసుకొచ్చారు. సకలదేవతలను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానిస్తూ ఉదయం 10.00 గం.ల నుండి 10.30 గం.ల మధ్య తిరుచ్చి ధ్వజారోహణ ఘట్టాన్ని నిర్వహించారు. ఇందులో గరుత్మంతుని చిత్రంతో కూడిన ధ్వజపటానికి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి ధ్వజస్తంభంపైకి అధిష్టింపచేశారు. కాగా, రాత్రి చంద్రప్రభ వాహనంపై స్వామి వారు విహరించనున్నారు. దేవునికడప శ్రీ లక్ష్మీవేంకటేశ్వర స్వామి ఆలయం అతి పురాతనమైనది. కృష్ణాచార్యులు ఇచ్చట శ్రీ వేంకటేశ్వరుని ప్రతిష్టించినట్లు ప్రతీతి. తిరుమల వరాహ క్షేత్రమైతే దేవుని కడప హనుమత్ క్షేత్రం. ఇక్కడ శ్రీ వేంకటేశ్వర స్వామి వారి వెనుక భాగమున ఆంజనేయ స్వామి విగ్రహం ఉంది. శ్రీ తాళ్ళపాక అన్నమాచార్యుల వారు ప్రత్యక్షంగా సేవించి, స్వామివారిని కడప రాయుడని, వేంకటాద్రి కడప రాయుడని పేర్కొన్నారు. పూర్వం తిరుపతికి వెళ్లే యాత్రికులకు మార్గమిదే. దేవునికడపలో వెలసియున్న శ్రీ స్వామివారి దర్శనాంతరమే తిరుమలేశుని దర్శించడం సాంప్రదాయంగా వస్తోంది. ఈ ఆలయంలో రాజగోపురం, తిరుపతి శ్రీ గోవిందరాజ స్వామి ఆలయ గోపురం ఒకే కాలంలో నిర్మించినట్లు శాసనం ద్వారా తెలుస్తోంది.

# సడలింపులకు చెక్



### ప్రైవేట్ విశ్వవిద్యాలయాల నిబంధనల్లో కఠిన మార్పులు

### విద్యార్థులకు మంచి రోజులు

కడప జిల్లా బ్యూరో, మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉన్నత విద్యాశాఖ ద్వారా జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వు నెం.2 (తేదీ: 17-01-2026) రాష్ట్ర ప్రైవేట్ విశ్వవిద్యాలయ వ్యవస్థను పూర్తిగా కొత్త దిశలోకి తీసుకెళ్లే కీలక మలుపుగా మారింది. ఈ ఉత్తర్వు ఇంకా అధికారిక గెజిట్‌లో పూర్తిగా ప్రచురితం కాకపోయినా, అమల్లోకి వచ్చిన తర్వాత విద్యారంగంలో నాణ్యత, పారదర్శకత, బాధ్యత గణనీయంగా పెరుగుతాయని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటివరకు సడలింపులు, మినహాయింపులపై ఆధారపడి ఏర్పడిన అనేక ప్రైవేట్ విశ్వవిద్యాలయాలకు ఇది గట్టి హెచ్చరికగా మారింది.

ఈ ఉత్తర్వుల ద్వారా 2017లో అమల్లోకి వచ్చిన ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ విశ్వ విద్యాలయాల స్థాపన నిబంధనల్లో కీలక మార్పులు చేశారు. ఇందులో భా గంగా నిబంధన--2లో ఉన్న జి(వి) ఉపనిబంధనను పూర్తిగా తొలగించారు. గతంలో 'ప్రత్యేక పరిస్థితులు' అంటూ భూమి యాజమాన్యం, మౌలిక వస తులు, ఆర్థిక అర్హతల విషయంలో సడలింపులు ఇచ్చే అవకాశం ఉండేది. ఇక్‌పై ఆ మార్గం పూర్తిగా మూసివేయబడింది. భూమిపై స్పష్టమైన హక్కులు లేకుండా, అవసరమైన వసతులు లేకుండా లేదా ఆర్థిక సామర్థ్యం నిరూ పించుకోకుండా విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయడం ఇక సాధ్యం కాదు. విశ్వవిద్యాలయ స్థాపనకు సంబంధించిన దరఖాస్తు ప్రక్రియను కూడా ఈ ఉత్తర్వు మరింత కఠినంగా మార్చింది. ఇకపై కొత్తగా నిర్ణయించిన దరఖాస్తు పత్రాలు సమర్పించాల్సి ఉంటుంది. ముఖ్యంగా సమగ్ర ప్రాజెక్టు నివేదిక తప్పనిసరి చేశారు. ఇందులో భూమి వివరాలు, యాజమాన్య పత్రాలు, పదేళ్ల ఆర్థిక అంచనాలు, కార్పస్ నిధుల వివరాలు, జాతీయ విద్యా విధానానికి అనుగుణమైన విద్యా ప్రణాళిక, పర్యావరణ పరిరక్షణ చర్యలు, ప్రయోగశాలలు, గ్రంథాలయాలు, వసతి గృహాలు వంటి మౌలిక వసతుల పూర్తి వివరాలు ఉండాలి. ఈ అంశాల్లో లోపాలు ఉంటే దరఖాస్తు తిరస్కరణకు గురయ్యే అవకాశం ఉంది.

**అడ్మిషన్లకు స్పష్టమైన మార్గదర్శకాలు**

విద్యార్థుల ప్రవేశాల విషయంలో కూడా ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలు తీసుకొచ్చింది. నిబంధన--10లో చేసిన మార్పుల ప్రకారం మొత్తం సీట్లలో 35 శాతం సీట్లు ఆంధ్రప్రదేశ్ విద్యార్థులకు కేటాయించాలి. ఈ సీట్లు పూర్తిగా ప్రతిభ ఆధారంగా, ప్రభుత్వ ప్రవేశ పరీక్షల ద్వారా భర్తీ చేయాలి. దీంతో స్థానిక విద్యార్థులకు ప్రైవేట్ విశ్వవిద్యాలయాల్లో చదువుకునే అవకాశాలు పెరగడమే కాకుండా, ప్రవేశాల ప్రక్రియలో న్యాయం, పారదర్శకత పెరుగుతాయని నిపుణులు చెబుతున్నారు.

**అనుమతుల ప్రక్రియ కఠినతరం**

విశ్వవిద్యాలయాల అనుమతుల ప్రక్రియలో సమయపాలనను కూడా ఈ ఉత్తర్వు కఠినంగా నిర్దేశించింది. ఏడాదికి రెండు సార్లు మాత్రమే దరఖాస్తులు స్వీకరిస్తారు. నిర్ణీత గడువులలో నిపుణుల కమిటీ పరిశీలన, స్థల పరిశీలన, ప్రభుత్వ సమీక్ష పూర్తవ్వాలి. ఆలస్యం, రాజకీయ లేదా ఇతర ..మిగతా 2పేజీలో

### జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో

## ఏసీబీ దాడులు



**రూ.45 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డ సిబ్బంది**

**ఏడి రాజశేఖర్, సీనియర్ అసిస్టెంట్ మున్నా అరెస్ట్**

**మదనపల్లె,మేజర్‌న్యూస్:** ఏసీబీ వలలో విద్యాశాఖ తిమింగలాలు చిక్కున్నాయి. అప్పర్ ప్రైమరీ పాఠశాలను హైస్కూల్ పాఠశాలగా అప్ గ్రేడ్ చేసేందుకు రూ.45 వేలు లంచం తీసుకుంటుండగా సోమవారం ఏసీబీ అధికారులు దాడులు చేసి రెడ్ హ్యాండెడుగా పట్టుకున్నారు.ఏసీబీ డిఎస్పీ సీతారామారావు, సీఐ నాగరాజు అరెస్టుకు సంబందించి విలేకర్లకు వివరాలు వెల్లడించారు. గుర్రంకొండ మండల కేంద్రంలో శేషాద్రి నాయుడు అనే వ్యక్తి ఏబిసి అప్పర్ ప్రైమరీ పాఠశాలను నిర్వహిస్తున్నాడు.ప్రస్తుతం అప్పర్ ప్రైమరీగా ఉన్న ఆ పాఠశాలను హైస్కూల్‌గా అప్ గ్రేడ్ చేసుకునేందుకు 2025 అక్టోబర్ మాసంలో మదనపల్లి డివైఈవో ఆఫీసులో దరఖాస్తు చేసుకున్నాడు.అక్కడ నుంచి ఫైలు 2025 నవంబరులో డీఈఓ కార్యాలయానికి వెళ్ళింది.అక్కడ అసిస్టెంట్ డైరెక్టరుగా పనిచేస్తున్న రాజశేఖర్,సీనియర్ అసిస్టెంట్?గా ఉన్న మహబూబ్ బాషా అలియాస్ మున్నాలు ఫైల్ ను అప్ గ్రేడ్ చేస్తూ ఆర్జెడీ కార్యాలయానికి పంపేందుకు శేషాద్రి నాయుడు నుంచి రూ.75,000 ..మిగతా 2పేజీలో

### నేడు జిల్లా ఇన్చార్జి మంత్రి

## సవిత రాక

**దీని ఇస్తిమా ఏర్పాట్లపై మంత్రి ఎన్ఎండీ ఫరూక్ తో కలిసి సమీక్ష**



**కడప జిల్లా బ్యూరో, మేజర్‌న్యూస్:**కడప జిల్లాలో ఈనెల 20వ తేదీ పర్యటన నిమిత్తం జిల్లా ఇన్చార్జి మంత్రి, ఎస్.సవిత జిల్లా కు రానున్నారని దీని ఇస్తిమా ఏర్పాట్లపై మంత్రి ఎన్ఎండీ ఫరూక్‌తో కలిసి సమీక్ష చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి సోమవారం ఒక ప్రకటన లో తెలిపారు. ఈ నెల 22, 23, 24వ తేదీల్లో కడపలో జరిగే దీని ఇస్తిమా నిర్వహణపై కలెక్టరేట్ లో రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎనచవతీతీచండీ ఫరూక్‌తో కలిసి మంగళవారం సమీక్ష నిర్వహించనున్నారు. దీని ఇస్తిమా సందర్భంగా ప్రార్థనల కోసం లక్షలాది మంది ముస్లిములు రానుండడంతో, తాగునీరు, మౌలిక సదుపాయల కల్పనపై తీసుకుంటున్న చర్యల గురించి అధికారులతో కలిసి ఈ సమీక్షలో చర్చించనున్నారు.

### పాత బంగారు పేరుతో

## రూ.20 లక్షల టోకరా

**20 లక్షలు మోసపోయిన పులివెందులకు చెందిన కొంతమంది వ్యక్తులు**



పులివెందుల మేజర్ న్యూస్: పులివెందుల ప్రాంతంలోని కొంతమంది వ్యక్తులు కు పాత బంగారం ఉందని చెప్పి కదిరి ప్రాంతానికి చెందిన కొంతమంది వ్యక్తులు 20 లక్షలు టోకరా వేశారు. 50 రోజుల క్రితం సత్య సాయి జిల్లా కదిరికి చెందిన కొంతమంది వ్యక్తులు పులివెందులలోని కొంతమంది వ్యక్తులకు ఫోన్ చేసి మా దగ్గర పాత బంగారం ఉందని 20 లక్షల డబ్బులు తీసుకొని వస్తే బంగారం మీకు ఇస్తామని నమ్మబలి కారు.. అత్యాశకు పోయిన పులివెందులలోని కొంతమంది వ్యక్తులు 20 లక్షల డబ్బులు తీసుకుని. పాత బంగారం కొనుగోలు చేయడానికి కదిరి ప్రాంతానికి వెళ్లారు. 20 లక్షలు డబ్బులు తీసుకొని వస్తే పాత బంగారం ఇస్తామని చెప్పిన వ్యక్తులు అక్కడ దొంగ పోలీసులను ఏర్పాటు చేసుకున్నారు. పాత బంగారం కోసం పులివెందుల చెందిన కొంతమంది వ్యక్తులు 20 లక్షల రూపాయలు తీసుకొని కదిరికి వెళ్లడం జరిగింది అక్కడ వెళ్లిన తర్వాత పాత బంగారు ఉందని చెప్పిన వ్యక్తులతో మాట్లాడుతుండగా. వారు ఏర్పాటు చేసుకున్న డమ్మీ ..మిగతా 2పేజీలో

సూర్య
KADAPA కడప జిల్లా ANNAMAIAH అన్నమయ్య జిల్లా
మంగళవారం 20 జనవరి 2026

## వేమన పద్యాలు సమాజానికి అవసరం

### ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్.తులసిరెడ్డి



**వేంపల్లె మేజర్‌న్యూస్:** మహాకవి వేమన విశ్వకవి, కవితా ఖడ్గ తిక్కన అని, ఆయన పద్యాలు సమాజానికి ఎంతో అవసరమని ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్.తులసిరెడ్డి అన్నారు. సోమవారం వేమన జయంతిని కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. వేమన అచ్చమైన తెలుగు సహజ చాటు కవి, ప్రజాకవి, విశ్వకవి అని తులసిరెడ్డి కొనియాడారు. ప్రస్తుత సమాజం మత, కుల, ప్రాంతీయ పిచ్చితో చీలికలు పేలికలై ఉందన్నారు. వేమన పద్యాలు ఆదర్శం, అనుసరణీయం అని తులసిరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ధృవకుమార్ రెడ్డి, ప్రసాద్ గౌడ్, సుబ్బారెడ్డి, రామకృష్ణ, ఖాదర్ వలి, చంద్రబాబు, రాజా, ఉత్తన్న, రవీంద్రారెడ్డి, రవి, బద్రీ, రాఘవయ్య, వేమయ్య, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## పాత బంగారు పేరుతో రూ.20 లక్షల టోకరా

(మొదటి పేజీ తరువాయి)

పోలీసులు రంగంలోకి రావడంతో 20 లక్షల డబ్బులు కూడా అక్కడే వదిలేసి పారిపోయినట్లు సమాచారం. ఏది ఏమైనా కదిరి అనంతపురం కడప సత్యసాయి జిల్లాలలో ఇలాంటి సంఘటనలు ఎక్కువగా జరుగుతున్నట్లు సమాచారం. ఈ విషయం ఆలస్యంగా వెలుగులోకి రావడంతో ఎవరబ్బా 20 లక్షల తీసుకుని పాత బంగారం కోసం వెళ్లిన విషయం చర్చనీయంశంగా మారింది. ఇప్పటికైనా పోలీస్ అధికారులు ఇలా సంఘటనలు జరగకముందే పోలీసులు అప్రమత్తమై ఇలాంటి సంఘటనకు పాల్పడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది

## జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో ఏసీబీ దాడులు

(మొదటి పేజీ తరువాయి)

లంచం డిమాండ్ చేశారు.ఫైలు ముందుకు కదలాలంటే లంచం ఇవ్వక తప్పదని పట్టుబట్టారు.దీంతో శేషాద్రి నాయుడు తాను అంత ఇచ్చుకోలేనని పాఠశాల అప్డేట్ చేసుకునేందుకు కావలసిన అవసరమైన అన్ని డాక్యుమెంట్లు సమర్పించానని,కావున తనపై దయవుంచి పాఠశాల అప్గ్రేడేషన్ కు అనుమతి ఇవ్వాలని పలుమార్లు కోరాడు.అయినా వారు ససేమిరా అన్నారు. శేషాద్రి నాయుడు నుంచి స్పందన లేకపోవడంతో సదరు అధికారులు 2026,జనవరి మొదటి వారంలో శేషాద్రి నాయుడు ఫైలులో కొన్ని రిమార్కులు చూపుతూ రిజెక్ట్ చేస్తూ ఫైల్‌ను తిరిగి డివైఈఓ కార్యాలయానికి పంపారు.ఈ నేపథ్యంలో శేషాద్రి నాయుడు డిఈఓ కార్యాలయానికి వెళ్లి ఏడి రాజశేఖర్,సీనియర్ అసిస్టెంట్ మహబూబ్ బాషాలను ప్రాధేయపడ్డాడు. చివరికి రూ.45 వేలకు బేరం కుదుర్చుకుని నేరుగా కడప ఏసిబి స్టేషనుకు చేరుకొని డిఎస్పి తారక రామారావును కలిసి జరిగిన విషయాన్ని వెల్లడించాడు.దీంతో అధికారులు వలపన్ని సోమవారం డీఈఓ కార్యాలయం వద్ద మాటు వేసి శేషాద్రినాయుడు ఏడి రాజశేఖర్,సీనియర్ అసిస్టెంట్ మహబూబ్ బాషాకు రూ.45 వేలు లంచం ఇస్తుండగా రెడ్ హ్యాండెడుగా పట్టుకున్నారు.దీంతో ఇద్దరినీ అరెస్ట్ చేసి ఏసిబీ కోర్టులో సరెండర్ చేస్తామని డిఎస్పీ తెలిపారు.

## ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఎంఎస్ఎంఈ స్టేట్ ప్రెసిడెంట్‌గా మీరా కళ్యాణి



**ప్రొద్దుటూరు టౌన్, మేజర్‌న్యూస్:** ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఎంఎసచవతీతీచంఈ స్టేట్ ప్రెసిడెంట్ గా కడప జిల్లా ప్రొద్దుటూరుకి చెందిన మీరా కళ్యాణిని నియమిస్తూ సోమవారం ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ సెంట్రల్ చైర్మన్ సుధీర్ పాల్ ఉత్తర్వులు ఇచ్చారని ఆమె ఒక ప్రకటనలో తెలిపారు. 5 సంవత్సరాల ఈమె పదవీ కాలంలో వికసిత బారత్ తో భాగంగా ఎస్సీ ఎస్టీ పారిశ్రామికవేత్తలకు సబ్సిడీ ద్వారా లోన్స్ ఇచ్చి వారిని పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు సహకరించి, వారి ఆర్థికాభివృద్ధికి కృషి చేయాలని ఆయన వివరించారన్నారు. ఈ సందర్భంగా మీరా కళ్యాణి మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ సెంట్రల్ చైర్మన్ సుధీర్ పాల్ ఈ పదవిని అందజేయడం ఆనందకరమన్నారు. ఈ పదవికి వంద శాతం న్యాయం చేస్తూ ఎస్సీ,ఎస్టీ మహిళలకు పారిశ్రామిక వేత్తలుగా ఎదిగే అవకాశం కల్పించేలా కృషి చేస్తానని స్పష్టం చేశారు.

# సడలింపులకు చెక్

(మొదటి పేజీ తరువాయి)

ఒత్తిళ్లకు తావు లేకుండా ఈ మొత్తం ప్రక్రియను కట్టుదిట్టంగా అమలు చేయనున్నారు.

**నాణ్యమైన విద్య, మెరుగైన ఉపాధి**

ఈ మార్పుల వల్ల ప్రధానంగా లాభపడేది విద్యార్థులే. కఠిన నిబంధనల కారణంగా విశ్వవిద్యాలయాలు నాణ్యమైన అధ్యాపకులను నియమించాల్సి వస్తుంది. ఆధునిక ప్రయోగశాలలు, సమృద్ధిగా ఉన్న గ్రంథాలయాలు, భద్రమైన వసతి గృహాలు ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. జాతీయ విద్యా విధానానికి అనుగుణంగా నైపుణ్యాభివృద్ధి, పరిశోధన, ప్రాక్టికల్ శిక్షణకు ఎక్కువ ప్రాధాన్యం లభిస్తుంది. దీంతో విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం ఏర్పడుతుంది. విద్యార్థుల భద్రత మరో ముఖ్యమైన అంశం. భూమి వివాదాలు, నకిలీ పత్రాలు, తప్పుడు అనుమతులపై ఆధారపడి ఏర్పడిన కొన్ని విశ్వవిద్యాలయాలు రేపు మూతపడితే విద్యార్థుల భవిష్యత్ ప్రమాదంలో పడే పరిస్థితులు గతంలో చూశాం. ఈ ఉత్తర్వు అమల్లోకి వచ్చాక అలాంటి పరిస్థితులకు గట్టి అడ్డుకట్ట పడుతుంది. సరైన అనుమతులు ఉన్న, ప్రభుత్వ నియమాలను పాటించే సంస్థలలోనే విద్యార్థులు చేరే విధంగా వ్యవస్థ రూపొందుతుంది. ఫలితంగా విద్యార్థులు పెట్టిన డబ్బు, సమయం వృథా కాకుండా, పట్టాల విలువ పెరిగి ఉపాధి అవకాశాలు మెరుగవుతాయి.

**ప్రతిపాదన దశలోనే అనర్హులకు అడ్డుకట్ట**

తప్పుడు పద్ధతుల్లో విశ్వవిద్యాలయాలు ఏర్పాటు చేయాలనుకునేవారిపై ఈ ఉత్తర్వు నేరుగా ప్రభావం చూపుతుంది. సడలింపుల రద్దుతో ఇకపై ప్రతిపాదన దశలోనే తప్పుడు హామీలు ఇచ్చి ముందుకు వెళ్లే అవకాశం ఉండదు. దరఖాస్తు దశలోనే భూమి యాజమాన్య పత్రాలు, ఆదాయ శాఖ ధ్రువీకరణ పత్రాలు, పర్యావరణ అనుమతులు క్షుణ్ణంగా పరిశీలిస్తారు. నిపుణుల కమిటీ స్థల పరిశీలనలో నకిలీ పత్రాలు లేదా భూమి కబ్జాలు బయటపడితే వెంటనే చర్యలు తీసుకుంటారు. ఆర్థిక వివరాలు స్పష్టంగా ఉండాల్సి రావడంతో ఆర్థిక మోసాలు చేసే సంస్థలు ప్రారంభ దశలోనే తిరస్కరించబడతాయి. ఇప్పటికే వివాదాల్లో ఉన్న విశ్వవిద్యాలయాల విషయాలను కూడా ప్రభుత్వం తిరిగి సమీక్షించే అవకాశం ఉంది. భూమి వివాదాలు, నకిలీ నమోదు పత్రాలు నిర్ధారణ అయితే అనుమతుల రద్దు, చట్టపరమైన చర్యలు తప్పవు. ఈ విధంగా కట్టుదిట్టమైన పరిశీలన, సమయపాలనతో కూడిన ప్రక్రియ వల్ల మోసాలు బయటపడే పరిస్థితి ఏర్పడుతోంది. మొత్తంగా చూస్తే, ప్రభుత్వ ఉత్తర్వు నెం.2 నిజమైన విద్యా సంస్థలను ప్రోత్సహిస్తూ, మోసపూరితంగా విశ్వవిద్యాలయాలు ఏర్పాటు చేసే వారికి గట్టి అడ్డుకట్టగా మారుతోంది. రాష్ట్రంలో ప్రైవేట్ విశ్వవిద్యాలయ వ్యవస్థను విశ్వసనీయంగా, నాణ్యంగా, విద్యార్థి కేంద్రితంగా మార్చే దిశగా ఇది ఒక కీలక అడుగుగా విద్యారంగ నిపుణులు పేర్కొంటున్నారు.

## ధ్వజారోహణంతో ప్రారంభమైన దేవుని కడప శ్రీ లక్ష్మీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

(మొదటి పేజీ తరువాయి)

స్వామివారి రథోత్సవం, రథసప్తమి రోజున కన్నుల పండవగా నిర్వహిస్తారు. రథసప్తమిరోజున భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శిస్తారు.

**బ్రహ్మోత్సవాల్లో వాహనసేవల వివరాలు :**

19.01.2026 ఉదయం ధ్వజారోహణం (మీన లగ్నం) రాత్రి – చంద్రప్రభ వాహనం, 20.01.2026 ఉదయం సూర్యప్రభవాహనం రాత్రి – పెద్దశేష వాహనం, 21.01.2026 ఉదయం చిన్నశేష వాహనం రాత్రి –– సింహ వాహనం, 22.01.2026 ఉదయం కల్పవృక్ష వాహనం రాత్రి– హనుమంత వాహనం, 23.01.2026 ఉదయం ముత్యపుపందిరి వాహనం రాత్రి – గరుడ వాహనం, 24.01.2026 ఉదయం కల్యాణోత్సవం రాత్రి – గజ వాహనం, 25.01.2026 రథోత్సవం (మధ్యాహ్నం 02.00 గం.ల) రాత్రి – ధూళి ఉత్సవం, 26.01.2026 ఉదయం సర్వభూపాల వాహనం రాత్రి – అశ్వ వాహనం, 27.01.2026 ఉదయం వసం తోత్సవం, చక్రస్నానం రాత్రి – హంసవాహనం, ధ్వజావరోహణం కాగా, జనవరి 24వ తేదీ ఉదయం 10.30 గంటలకు స్వామి వారి కల్యాణోత్సవం జరుగనుంది. రూ.300/- చెల్లించి గృహస్తులు(ఇద్దరు) కల్యాణోత్సవంలో పాల్గొనవచ్చు. జనవరి 28న సాయంత్రం 6 గంటలకు పుష్పయాగం జరుగనుంది.వాహన సేవలలో భాగంగా శ్రీలక్ష్మి వేంకటేశ్వర స్వామి వారు ఉదయం 09.00 గం.ల నుండి 10.00 గం.ల వరకు రాత్రి 08.00 గం.ల నుండి 09.00 గం.ల వరకు విహరించి భక్తులను అనుగ్రహించనున్నారు. ఉత్సవాల సందర్భంగా టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో ప్రతిరోజు వాహన సేవల ముందు కోలాటాలు, హరికథ, భజన కార్యక్రమాలను నిర్వహించనున్నారు. అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు అన్నమయ్య సంకీర్తనలను ఆలపించనున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో ప్రశాంతి, సూపరింటెండెంట్ హనుమంతయ్య, టెంపుల్ ఇన్స్పెక్టర్ ఈశ్వర్ రెడ్డి, అర్చకులు, పలువురు అధికారులు పాల్గొన్నారు.



# వల్లూరులో రెవిన్యూ క్లినిక్ నిర్వహణ

**రైతు సమస్యలపై ప్రత్యేక దృష్టి**

**ఆప్యాయంగా రైతులను పలకరింపుతో - అధికారులు**

**రైతుల భూ సమస్యల పరిష్కారమే లక్ష్యం - ఆర్టీవో జాన్ ఇర్విన్**




**వల్లూరు మేజర్‌న్యూస్ :** మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన రెవిన్యూ క్లినిక్ రైతులకు ఎంతో ఉపయోగకరంగా నిలిచింది, ఈ కార్యక్రమంలో పాల్గొన్న కడప ఆర్డీవో జాన్ ఇర్విన్, వల్లూరు తహసీల్దార్ శ్రీవాణితో కలిసి రైతుల భూ సంబంధిత సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకున్నారు, రెవిన్యూ క్లినిక్?కు మండలంలోని వివిధ గ్రామాల నుంచి రైతులు పెద్ద ఎత్తున హాజరై తమ భూ సమస్యలకు సంబంధించిన అర్జీలను అధికారులకు అందజేశారు, రైతులతో నేరుగా మమేకమై, వారి సమస్యలను ఓపికగా వింటూ, అక్కడికక్కడే పరిష్కరించగల సమస్యలను వెంటనే పరిష్కరించారు, కొంతమంది రైతుల సమస్యలు పూర్తిగా పరిష్కారం కావడంతో వారు ఆనందం వ్యక్తం చేశారు, పెద్ద స్థాయిలో ఉన్న సమస్యలపై కూడా రైతులతో సమీక్ష నిర్వహించి, సంబంధిత శాఖలతో సమన్వయం చేసి త్వరితగతిన పరిష్కరిస్తామని ఆర్డీవో, తహసీల్దార్ హామీ ఇచ్చారు, ప్రభుత్వం రైతుల భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా సోమవారం రెవిన్యూ క్లినిక్ నిర్వహిస్తూ, అన్ని రెవిన్యూ శాఖల సిబ్బందిని ఒకచోటకు చేర్చి రైతులకు న్యాయం చేయాలనే లక్ష్యంతో కలెక్టర్ ఆదేశాలతో వల్లూరు లో నిర్వహించామని తెలిపారు, ఈ సందర్భంగా ఒక వృద్ధురాలైన రైతు మహిళ తన భూ సమస్యను అధికారుల దృష్టికి తీసుకురాగా, ఆర్డీవో జాన్ ఇర్విన్, తహసీల్దార్ శ్రీవాణి ఆప్యాయంగా పలకరిస్తూ ఆమెను కూర్చోబెట్టి, సమస్యను పూర్తిగా విన్నారు, అవసరమైన రికార్డులు పరిశీలించి ఆమె సమస్యను పరిష్కరించడంతో ఆ వృద్ధురాలు ఆనందం వ్యక్తం చేస్తూ అధికారులకు కృతజ్ఞతలు తెలిపింది, ఈ సంఘటన రెవిన్యూ క్లినిక్?కు ప్రత్యేక హైలెట్?గా నిలిచింది, ఈ సందర్భంగా కడప ఆర్డీవో జాన్ ఇర్విన్ మాట్లాడుతూ రైతుల భూ సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం, చిన్న సమస్యలైనా, పెద్ద సమస్యలైనా రైతులు కార్యాలయాల చుట్టూ తిరగకుండా రెవిన్యూ క్లినిక్ ద్వారా నేరుగా పరిష్కారం అందేలా చర్యలు తీసుకుంటున్నాం అని అర్జీలను దశలవారీగా పరిశీలించి తప్పకుండా పరిష్కరిస్తాం అని తెలిపారు, అలాగే తహసీల్దార్ శ్రీవాణి మాట్లాడుతూ రైతుల సమస్యలు మా సమస్యలే. భూ రికార్డులు, పట్టాలు, మార్పులు, వివాదాలు వంటి అంశాలపై రైతులకు న్యాయం చేయడమే మా బాధ్యత అని ఇప్పటికే అనేక సమస్యలు పరిష్కరించాం అన్నారు, మిగిలిన అన్ని భూ సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నాం అన్నారు, రెవిన్యూ క్లినిక్ ద్వారా రైతులకు నమ్మకం పెరుగుతోందని, అధికారులు నేరుగా సమస్యలు వింటూ పరిష్కరిస్తుండటంతో రైతులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారంటూ ఈ కార్యక్రమం వల్ల రైతులకు ఎంతో ఊరట లభించిందని కొంతమంది రైతులు చెప్పుకొచ్చారు..



## పశువు ఆరోగ్య శిబిరాల గోడపత్రామును ఆవిష్కరించిన సబ్ కలెక్టర్




రాజంపేట మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో సోమవారం నుండి ప్రతిష్టాత్మకంగా నిర్వహించు పశు ఆరోగ్య శిబిరాలు గోడపత్రము మరియు కరపత్రములను రాజంపేట సబ్ కలెక్టర్ హెచవతీతీచస్ భావన సోమవారం ఆవిష్కరించినారు ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ రాజంపేట ఉపసంచాలకులు డాక్టర్ వై విజయభాస్కరరావు రాజంపేట ప్రాంతీయ పశు వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ హెచ్ చెర్లోపల్లి వైద్యాధికారిణి డాక్టర్ కే భాగ్యవతి జేబీవోఎం వరదయ్య ల్యాబ్ టెక్నీషియన్ జబ్బిర్ అహ్మద్ మరియు పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## తెలుగు ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడు ఎన్టీఆర్

### - మదనపల్లి రూరల్ తెలుగు యువత అధ్యక్షులు ధనయాదవ్



మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ : మండలంలోని పెంచుపాడు పంచాయతీ నందు ఆదివారం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు,మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 30వ వర్ధంతిని జరుపుకున్నారు.ఇందులో భాగంగా ఆయన చిత్రపటానికి తెలుగు యువత నాయకులు టిడిపి నాయకులు,కార్యకర్తలు,అభిమానులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ధన యాదవ్ మాట్లాడుతూ తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచం గుర్తించేటట్లు చేసిన యుగపురుషుడు ఎన్టీఆర్ అని,అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు.ఆయన ప్రవేశపెట్టిన అనేక పథకాలను పేద ప్రజలకు ఇప్పటికి అందిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,మంత్రి నారా లోకేష్ బాబు తెలుగు యువత మండల అధ్యక్షులు ధన యాదవ్ అభినందనలు తెలియజేశారు.పార్టీ స్థాపించిన అనతికాలంలోనే అధికారంలోకి వచ్చిన ఎన్టీఆర్ రాష్ట్ర ప్రజల సేవే పరమావధిగా ఆహర్నిశలు శ్రమించిన గొప్ప నేత అని ధన యాదవ్ కీర్తించారు.ఈ కార్యక్రమంలో ఉమేష్ బోనాల,సాయి మరియు టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## పీలేరు పరిసరాల్లో 'కలర్ ఫోటో తీయరో' డీజే పాట చిత్రీకరణ



పీలేరు మేజర్ న్యూస్ : పీలేరు పరిసరాల్లో 'కలర్ ఫోటో తీయరో' డీజే పాట చిత్రీకరణ వేగంగా జరుగుతోంది. ఆర్.బి. బ్రదర్స్ ప్రొడక్షన్స్ చిత్ర నిర్మాణ సంస్థ బ్యానర్ లో నిర్మాత రాళ్లపాటి చిన్నమస్తాన్ ప్రేక్షకులకు అందిస్తున్నారు. గీత రచయిత నవసందీప్ రాసిన ఈ డీజే పాటను హీరో, హీరోయిన్ జగదీష్, ఐశ్వర్య (ఇస్మార్ట్ శంకర్ స్టెప్ మార్ ఫేమ్), బృందంతో దర్శకులు స్టానీ చిత్రీకరిస్తున్నారు. పీలేరు, సదుం మండలాల సరిహద్దుల్లోని కంచం వారి పల్లి, ఊటుపల్లి మధ్య గత మూడు రోజులుగా పచ్చని వరి పొలా గట్లు, కొండలు, చెరువు కట్టలు మొదలకు చోట్ల సుహేల్ నృత్య దర్శకత్వంలో డిఓపి రాఖీ ఏఆర్ పాట చిత్రీకరణ చేపట్టారు. నాని రచించిన ఈ పాటకు సాహితి సంగీతం అందించారు. పాట చిత్రీకరణతో పాటు ఎడిటింగ్ బాధ్యతలను కూడా రాఖీ ఏఆర్ చేపట్టారు. ఈ పాట చిత్రీకరణకు పీలేరు చెందిన కళాకార్ హబ్ బృందం కూడా తమవంతు సహకారాన్ని అందిస్తోంది. ఇందులో నటీనటులు కిరణ్, నైనా, శివాని, తదితరులు పాల్గొన్నారు.

# సమాజాన్ని జాగృతం చేసిన ప్రపంచకవి యోగివేమన

### - కొనియాడిన రెడ్డి సంక్షేమ సంఘం నాయకులు - రెడ్డి సంక్షేమ భవనం నందు ఘనంగా జయంతి వేడుకలు



మదనపల్లె,మేజర్ న్యూస్ : తన అద్వితీయమైన పద్యాలతో సమాజాన్ని జాగృతం చేసిన మహాకవి యోగివేమన అని మదనపల్లె రెడ్డి సంక్షేమ సంఘం నాయకులు పేర్కొన్నారు.సోమవారం యోగివేమన జయంతిని పురస్కరించుకొని బెంగళూరు రోడ్డులోని రెడ్డి సంక్షేమ సంఘం భవనం నందు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా పలువురు రెడ్డి సంఘం నాయకులు మాట్లాడుతూ కొండవీడు ప్రాంతంలో రెడ్డి రాజుల వంశంలో జన్మించిన మహాపురుషుడని కొనియాడారు.అనంతరం అనంతపురం జిల్లా కటారుపల్లిలో తన జీవితాన్ని గడిపి అద్భుతమైన పద్యాలను రచించారు.వాటిని సిపి బ్రౌన్ గ్రంథాల రూపంలో ముద్రించి వేమన పద్యాలకు ఊపిరి పోశారన్నారు.ద్వాపరయుగంలో శ్రీకృష్ణుడు రచించిన భగవద్గీత తర్వాత వేమన పద్యాలు అంత ప్రాచుర్యం పొందాయన్నారు.యోగి వేమన జీవిత చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చాలని,వేమన పద్యాలపై విద్యార్థులకు పోటీలు నిర్వహించాలన్నారు.ఆ మహనీయుడు ఆశయ సాధన కోసం అందరూ పనిచేయాలని పిలుపునిచ్చారు.అదేవిధంగా రెడ్డి సంఘాన్ని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడానికి కలసికట్టుగా ముందుకు సాగుతామన్నారు.నిరుపేద రెడ్డి విద్యార్థుల విద్యాభివృద్ధికి సహకరించాలని తీర్మానించారు.పట్టణంలో యోగివేమన విగ్రహ ఏర్పాటుకు అనువైన స్థలం ఎంచుకొంటే మునిసిపల్ కౌన్సిల్ నందు పెట్టి ఆమోదింపజేస్తామని చైర్ పర్సన్ మనూజా రెడ్డి హామీఇచ్చారు.ఇకపోతే ఈ ఏడాది మార్చిలో రెడ్డి కులస్తుల ఆత్మీయ సమావేశం నిర్వహిస్తామని వెల్లడించారు.అధ్యక్షులు గుడిబండ రవికుమార్ రెడ్డి,సెక్రటరీ డాక్టర్ అనిల్ కుమార్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి గౌరవాధ్యక్షులు రామచంద్రారెడ్డి,ఉపాధ్యక్షులు వి.సాంబశివారెడ్డి,కోశాధికారి వై.గిరిధర్ రెడ్డి,జాయింట్ సెక్రెటరీ కే.సుధాకర్ రెడ్డి,కో-ఆర్డినేటర్ ఎన్.సాంబశివరెడ్డి,సభ్యులు శేషాద్రి రెడ్డి,రామలింగారెడ్డి,జై చంద్రారెడ్డి వేణుగోపాల్ రెడ్డి,రంగారెడ్డి మాధవరెడ్డి,కరుణాకర్ రెడ్డి,సుబ్రమణ్యం రెడ్డి,కృష్ణారెడ్డి,ఎస్.భాస్కర్ రెడ్డి,గంగాధర్ రెడ్డి,కోదండరామిరెడ్డి,ఆర్.ఐ రమణారెడ్డి,సి.భాస్కర్ రెడ్డి,ఆర్టీసీ రామలింగారెడ్డి,జనార్దన్ రెడ్డి,మస్తాన్ రెడ్డి,సుబ్బారెడ్డి,విష్ణువర్ధన్ రెడ్డి,భాస్కర్ రెడ్డి,మరియు మున్సిపల్ ఛైర్పర్సన్ వరపన మనూజా రెడ్డి,కో - ఆప్షన్ శారదా రెడ్డి,వి.ఎస్ రెడ్డి,ఆర్.సీ.డిఎస్ సురేంద్ర రెడ్డి,పద్మాప్రియ రెడ్డి,సుగుణా రెడ్డి,చంద్రా రెడ్డి,చిప్పిలి మల్లికార్జున రెడ్డి,శరత్ రెడ్డి,ద్వారకానాథ్ రెడ్డి,వెంకటేశ్వర్ రెడ్డి,ఆవుల సోమశేఖర్ రెడ్డి,కేశవ రెడ్డి,వేమారెడ్డి,రామక్రిష్ణా రెడ్డి సీడ్స్,బి.మల్ రెడ్డి,శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు.

## తుర్లు ఆనంద్ యాదవ్ రాజకీయంగా ఉన్నత స్థితికి ఎదగాలి



మదనపల్లె,మేజర్ న్యూస్ : వైకాపా స్టేట్ లీగల్ సెల్ జాయింట్ సెక్రెటరీగా తుర్లు ఆనంద్ యాదవ్ ఇటీవల నియమితులైన సంగతి విధితమే.ఈ నేపథ్యంలో సోమవారం మదనపల్లె పట్టణంలోని రాష్ట్ర యాదవ సంఘం కార్యాలయంలో ఎమర్జెన్సీ ఆసుపత్రి పూర్వపు యాజమాని పప్పు సుధాకర్ ఆధ్వర్యంలో ఆయనకు పుష్పగుచ్చం అందజేసి,శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పప్పు సుధాకర్ మాట్లాడుతూ న్యాయవాద వృత్తిలో 21 సంవత్సరాల సుధీర్ఘ అనుభవం కలిగి,యాదవ సంఘం ఏపీ అధ్యక్షుడిగా యాదవుల అభ్యున్నతికి విశేష కృషి చేశారని కొనియాడారు.సామాన్య ప్రజలకు నిస్వార్ధంగా న్యాయాన్ని అందించి తనదైన ముద్రవేశారన్నారు.ఆయన సమర్ధతను గుర్తించి వైకాపా అధిష్టానం స్టేట్ లీగల్ సెల్ జాయింట్ సెక్రటరీగా నియమించడం శుభపరిణామమన్నారు.ఇదే స్ఫూర్తితో పనిచేసి ఆయన భవిష్యత్తులో రాజకీయంగా మరింత ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వైకాపా యువజన విభాగం నాయకులు రెడ్డి పవన్ తేజ, అనిల్, ఉదయ్, చిన్నా, గణి, మనోజ్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఉర్లగడ్డపోడులో ఘనంగా గౌరమ్మ పూజలు



రైల్వే కోడూరు రూరల్ మేజర్‌న్యూస్ : రైల్వే కోడూరు మండలం ఉర్లగడ్డపోడు గ్రామపంచాయతీ లోని హరిజనవాడ నందు మాజీ ఎమ్మెల్యే శ్రీ కొరముట్ల శ్రీనివాసులు , వైయస్సార్సీపి జిల్లా యూత్ సెక్రెటరీ దమ్ము రఘు ల సారథ్యంలో వైసీపీ నాయకులు, మాజీ ఎంపిటిసి గురు ప్రసాద్ ఆధ్వర్యంలో గ్రామం నుంచి గౌరమ్మ పూజలు, సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు.ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎంపిటిసి గురు ప్రసాద్ కు శాలువాతో,పూల మాలలుతో ఘనంగా ఆహ్వానం పలికారు.ఈ సందర్భంగా యువతీ యువకులు పిల్లలకు ఉత్సాహంగా ఆటల పోటీలను నిర్వహించి, అందులో గెలిచిన వారికి ఆకర్షనీయమైన బహుమతులను అందజేశార్ను ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులుతో పాటు దమ్ము సుబ్రహ్మణ్యం, పేయల సుబ్బయ్య, మందపాటి సుబ్రహ్మణ్యం, మందపాటి శంకరయ్య టీచర్, మందపాటి శ్రీనివాసులు, దమ్ము నాగేంద్ర, మద్దు సుబ్బరాయుడు, దమ్ము నాగరాజా, దమ్ము సుబ్బరాయుడు, దమ్ము సురేష్, మందపాటి చందు, తేజ, మద్దిరాల వెంకీ, మందిరాల ఆకాష్, మద్దిరాల రాఘవులు, వెంకటరమణ, గోగడి వెయ్యల వెంకటరమణ, మద్దు పార్థు, ఉదయగిరి హరికృష్ణ, దమ్ము శివకుమార్, దమ్ము శివశంకర్, పిడుగు శివయ్య, పిడుగు వినయ్, సిరియాల సిద్దయ్య, కొప్పల రవి, దారా శివ, కాకి గౌరీ శంకర్, దమ్ము రెడ్డి, దమ్ము బంగారు, లోకేష్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగాలలో క్రీడలకు మూడు శాతం రిజర్వేషన్

### ప్రతి ఒక్కరూ ఏదో ఒక క్రీడలలో రాణించాలి - అరవీడులో క్రికెట్ పోటీల విజేతల బహుమతి కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి మండిపల్లి



గాలివీడు,మేజర్ న్యూస్ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత క్రీడలకు అత్యంత ప్రాముఖ్యతను ఇవ్వడం జరుగుతున్నది అందులో భాగంగా ప్రభుత్వ ఉద్యోగాలలో క్రీడాలకు మూడు శాతం రిజర్వేషన్ కల్పించడం జరిగిందని రాష్ట్ర రవాణా,యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఆయన సోమవారం మండలంలోని అరవీడు పంచాయతీ ఎల్లంపల్లిలో నిర్వహించిన క్రికెట్ పోటీల విజేతల బహుమతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత క్రీడలకు మరియు క్రీడాకారులకు అత్యంత ప్రధానితను ఇవ్వడం జరుగుతున్నదని పేర్కొన్నారు. ప్రస్తుతం క్రికెట్ అంటే ప్రజలలో ఎనలేని అభిమానం కలదని క్రికెట్ ను చూడడానికి కుదర ప్రాంతాలకు కూడా వెళుతున్నారని తెలిపారు. ప్రతి ఒక్కరు క్రీడలను అలవాటు చేసుకోవాలని, అలాగేప్రతి ఒక్కరూ ఏదో ఒక క్రీడలలో రాణించాలని తెలిపారు. క్రీడల వల్ల వ్యక్తులు ఆరోగ్యంగా ఉండడంతో పాటు మానసిక శారీరిక దృఢత్వం ఏర్పడుతుందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాలలో తన సొంత ఖర్చులకు క్రికెట్ పోటీలను నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం మండిపల్లి నాగిరెడ్డి ట్రస్ట్ తరఫున విన్నర్గా నిలిచిన ఎల్లంపల్లి టీంకు 22000, రన్నర్ గా గెలిచిన అరవిడి టీంకు 11,000 రూపాయలు నగదు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు పురం ఎం కుమార్ రెడ్డి, సింగల్ విండు అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, టిడిపి నాయకులు మందపాటి రవీంద్రబాబు, రెడ్డప్ప, కే శివారెడ్డి, భద్రప నాయుడు, నర్సారెడ్డి, కదిరి నాయుడు, శేషారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి నెల చివరి నాటికి ఉపాధి పనులను పూర్తి చేయాలి

## ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్



**మైదుకూరు, మేజర్‌న్యూస్ :** మైదుకూరు నియోజకవర్గం లో ఇప్పటి వరకు ఉపాధి హామీ పథకం కింద మంజూరు అయిన సీసీ రోడ్లు, స్మశానవాటికలు, మినీ గోకులం షెడ్లను ఫిబ్రవరి నెలాఖరు లోపు పూర్తి చేసి, మార్చి నెలలోపు బిల్స్ నమోదు చేసుకోవాలని, లేని యెడల మంజూరు అయిన నిధులు నిరుపయోగంగా ఉండిపోతాయని ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ తెలిపారు. మార్చి నెల తర్వాత ఉపాధి హామీ పథకం పేరులో మార్పు చేసి, దానికి సంబంధించిన సాఫ్ట్వేర్ అప్డేట్ అవుతుంది.కావున ప్రతి ఒక్కరు తమ గ్రామంలో ఉపాధి హామి పథకం ధ్వారా మంజూరు అయినటువంటి అన్ని రకాల పనులు వెంటనే ప్రారంభించి, త్వరగతిన పూర్తి చెయ్యాలని ఆదేశించారు.

# రాష్ట్ర ఉత్తమ అవార్డు గ్రహీతకు సన్మానం

## ఉత్తమ బోధన, విధ్యార్థులకు మార్గదర్శకం



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పనిచేస్తున్న చరిత్ర అధ్యాపకుడు, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత డా.బాలకొండ గంగాధర్ ని ఘనంగా సన్మానించారు. ఆయన పూర్వ విద్యార్థులైన జీ.రవి, సురేష్, గోపాల్ గౌడ్, కుమార్, సంపత్, ప్రసాద్ లు కలిసి శాలువ కప్పి పూలమాలతో సత్కరించారు. అనంతరం కడప వైఎసచవతీతీచరచవతీతీచం డిగ్రీ కళాశాల చరిత్ర అధ్యాపకుడు కె.జయచంద్ర మాట్లాడుతూ డా.బాలకొండ గంగాధర్ ఎక్కడ పని చేసిన ఉత్తమ భోదనతో విధ్యార్థులకు మార్గదర్శకంగా నిలుస్తారన్నారు. అలాగే ఆయన సాధించిన బెస్ట్ టీచర్స్ అవార్డు ఇతర అధ్యాపక, ఉపాధ్యాయలకు ఆదర్శమన్నారు. ఆయన పనిచేస్తున్న కళాశాలకీ మాత్రమే కాకుండా జిల్లాకే గర్వకారణమన్నారు. అంతేకాకుండా ఆయన భోదనలతో వివిధ ప్రభుత్వ రంగాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులను డా.బాలకొండ గంగాధర్, కె.జయచంద్రలు సత్కరించి, అభినందించారు.

# యోగివేమన జన్మదినాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహించాలి

## మాజీ ప్రభుత్వ సలహాదారు నాగార్జు రెడ్డి



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్:** యోగి వేమన పుట్టినరోజును (జనవరి 19) రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహించాలని మాజీ ప్రభుత్వ సలహాదారుడు నాగార్జున రెడ్డి పేర్కొన్నారు. వేమన వ్రాసిన వేలాది పద్యాలను ఈనాటి సమాజానికి విద్యార్థులకు అందుబాటులోకి తేవాలన్నారు. ఆయన రచించిన పద్యాల్లో సమాజంలో జరుగుతున్న విషయాలను భూత, భవిష్యత్తు విషయాల గురించి పద్యాల రూపంలో చెప్పడం జరిగిందన్నారు."మకుటం"ప్రతి పద్యముచివర విశ్వదాభిరామ వినురవేమ. అనే మకుటం ఉంటుంది."తత్వం"విగ్రహా ఆరాధనన్ను కుల వివక్షను మరియు సమాజంలోని మూఢనమ్మకాలను వేమన తీవ్రంగా నిరసించారు. "ప్రభావం"బ్రిటిష్ అధికారి సీ. పి . బ్రౌన్. వేమన పద్యాలను సేకరించి ఆంగ్లంలోనికి అనువదించి ప్రపంచానికి పరిచయం చేశారు. ఆయన తెలుగు నేర్చుకుని తెలుగులో కూడా ప్రజలకు అందుబాటులోకి తెచ్చారని తెలిపారు.ప్రజా కవి పూర్వపు విజయనగర సామ్రాజ్యంలోని తమిళనాడు. కర్ణాటక. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో. ఇప్పటికీ ఆయన భక్తులు అభిమానులు లక్షలాదిమంది ఇప్పటికి ఆయనను అభిమానిస్తూ పూజిస్తూ ఉంటారని, ఆయన జీవ సమాధి కావడం జరిగిందని నాగార్జున రెడ్డి తెలిపారు.

# ఘనంగా యోగి వేమన జయంతి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్థానిక కొర్రపాడు రోడ్డు లోని వై.యస్.ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం యోగి వేమన జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేమన చిత్ర పటానికి కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య జయచంద్ర రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ ఆచార్య రమణయ్య, కళాశాల డీన్ ఆచార్య నాగరాజు, ఇతర అధ్యాపకులు పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ఆచార్య జయచంద్ర రెడ్డి మాట్లాడుతూ వేమన ప్రజాకవి, సంఘసంస్కర్త, బ్రౌన్ ద్వారా వేమన పద్యాలు 1839 లో పుస్తక రూపంలో తొలిసారిగా వెలుగులోకి వచ్చాయని, విశ్వదామి రామ వినర వేమ"అనే మాట వినని వారు ఉండరని అలాగే పామరులకూ కూడా అర్థమయ్యే బాషలో పద్యాలు ఉండేవని, అద్భుతమైన కవిత్వం, అనంతమైన విలువ గల సలహాలు, సూచనలు, విలువలు, తెలుగు సంగతులను తెలియపరిచారని వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఆచార్య రమణయ్య మాట్లాడుతూ వేమన పేరుతో దేశంలో అలాగే మన కడప లో యూనివర్సిటీ ఉండటం మనం ఎంతో గర్వించదగ్గ విషయం అని తెలిపారు. అలాగే విశ్వ విద్యాలయంలో వేమన మాట పేరుతో వేమన పద్యాలను రాసి క్యాంపస్ లో పలు ప్రాంతాలలో ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల డీన్ ఆచార్య నాగరాజు మాట్లాడుతూ 2006 లో అప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా యోగి వేమన యూనివర్సిటీ ని ప్రారంభించారని, యోగి వేమన యూనివర్సిటీలో చదివిన వారు ఎంతో ప్రతిభావంతులు అయ్యారని తెలిపారు. అనంతరం అందరికీ మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు, బోధనేదర సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పీఎం విశ్వకర్మ యోజన పథకం ఎంతో ఉపయోగకరం

## జిల్లా కన్వీనర్ రమణాచారి




**పోరుమామిళ్ల,మేజర్‌న్యూస్:** ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం ఎంతో ఉపయోగమని జిల్లా కన్వీనర్ నారోజు రమణాచారి తెలిపారు. ఈ పథకం ద్వారా శ్రీనివాసులు రెడ్డి కి ఆరు రోజుల శిక్షణ ద్వారా నాలుగు వేల రూపాయలు తమ ఖాతాలో జమ చేయడం జరిగిందని మరియు 15 వేల రూపాయలు విలువచేసే వాషింగ్ మిషన్ ను విశ్వకర్మ యోజన జిల్లా కన్వీనర్ నా రోజు రమణాచారి చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నాగేంద్ర, అసెంబ్లీ మాజీ కో కన్వీనర్ పండరి, మండల ఉపాధ్యక్షులు బ్రహ్మయ్య, చెన్నయ్య మండల కార్యదర్శి మోహన్ రెడ్డి, క్రియాశీల సభ్యుడు తమ్మిశెట్టి రమణయ్య తదితరులు పాల్గొన్నారు

# చట్టాల నిబంధనలపై అవగాహన



**పులివెందుల మేజన్‌న్యూస్:** రోడ్డు భద్రతా వారోత్సవాలు 2026 ఆచరణ గుడ్ సమ రిటన్ చట్టాలు నిబంధనలపై జాగృతి పెంచే పోస్టర్లను సోమవారం విడుదల చేసినట్లు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బి వి ప్రసాద్ తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ స్టేషన్లో ఆర్టీసీ బస్టాండ్ ప్రభుత్వ ఆసుపత్రి వద్ద వీటికి సంబంధించిన పోస్టర్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ట్రాఫిక్ సిఐ హాజీవలి ఆర్టీసీ డిపో మేనేజర్ ప్రేమ్ కుమార్ ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు గుడ్ సమర్టిన్ చట్టాల నిబంధనలపై వివరించడం జరిగిందన్నారు. ప్రజలందరూ తప్పనిసరిగా చట్టాలు నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. వీటి గురించి క్లుప్తంగా తెలియజేసిన వారికి రివార్డు బహుమతులు కూడా ఉంటాయన్నారు కార్యక్రమంలో ఆర్టిసి సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా కవి, సామాజిక సంస్కర్త యోగివేమన జయంతి వేడుకలు



**మైదుకూరు, మేజర్‌న్యూస్:** మైదుకూరు పట్టణం కడప రోడ్డులోని పాత సాయిబాబా గుడి వద్ద గల యోగి వేమన విగ్రహానికి యోగివేమన జయంతి సందర్భంగా సోమవారం మైదుకూరులోని పలువురు నాయకులు, మున్సిపల్ సిబ్బంది పూలమాలలు వేసి ఆయనకు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు సాహితీ ,సామాజిక చరిత్రలో తనదైన ముద్ర వేసిన మహనీయుడు 350 సంవత్సరాలు క్రితమే సమాజంలో మూడాచారుల నిర్మూలనకు కృషి చేసిన గొప్ప సంఘసంస్కర్త యోగివేమన అని వాళ్ళు కొనియాడారు. యోగి వేమన కడప జిల్లా చెందిన వ్యక్తి కావడం గర్వకారణం అన్నారు .వేమన చెప్పిన నీతి సూత్రాలు, నైతిక విలువలను యువత ఆదర్శంగా తీసుకోవాలని వారు సూచించారు. కార్యక్రమంలో మైదుకూరు మున్సిపల్ చైర్మన్ మాచనూరు చంద్ర, మున్సిపల్ కమిషనర్ రంగస్వామి, బిపి ప్రతాప్ రెడ్డి, తప్పేట శశిధర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, మురళీధర్ రెడ్డి, రఘునాథరెడ్డి, రాజమోహన్ రెడ్డి, వైట్ సుబ్బారెడ్డి ,అన్నవరం సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పశు ఆరోగ్య శిబిరాలు ఉపయోగించుకోండి




**కలసపాడు మేజర్‌న్యూస్:** కలసపాడు మండలంలోని అన్ని గ్రామ పంచాయితీలలో ఈనెల 19వ తేదీ నుంచి ఈనెల 31వ తేదీ వరకు ఉచిత పసుపులకు ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేస్తామని పశు సందర్మాకశాఖ వారు నిర్వహించుచున్నారని వెటర్నరీ వైద్య అధికారి . వెంకటేశ్వరరావు తెలిపారు. సోమవారం ఎగువ రామాపురం గ్రామంలో నిర్వహించామని వారు తెలిపారు. ఇందులో పశువులకు గర్భకోశ పరీక్షలు, చూలు పరీక్షలు, ఆరోగ్యంగా లేని పశువులకు చికిత్సలు, దూడలకు నట్టల నివారణ మందులు, గొర్రెల మరిము మేకలకు నట్టల నివారణ మందులు ఉచితాగా పంపిణీ చేయడం జరిగినది.అలాగే పాలిచ్చే పశువులకు పశు భీమా క్రింది ఇన్స్యూన్స్ కూడా చేయించు కోవచ్చుని. వెటర్నరీ డాక్టర్ వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి సిబ్బంది రైతులు ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాధులను త్వరగా పరిష్కరించండి



**కడప క్రైమ్ మేజర్‌న్యూస్:** కడప జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో సోమవారం జిల్లా ఎస్.పి నచికేత్ విశ్వనాథ్ పాల్గొని, జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల సమస్యలపై అర్జీలు స్వీకరించారు. ఫిర్యాదు దారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. మొత్తం 76 ఫిర్యాదులు అందాయి. ఈ సందర్భంగా ఎస్పీ ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించి, వాటిని పరిశీలించి సంబంధిత పోలీస్ అధికారులతో ప్రత్యక్షంగా ఫోన్‌లో మాట్లాడారు. చట్టపరమైన పరిమితులలో నిర్ణీత గడువులోపు వాటిని పరిష్కరించాలంటూ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. బాధితులకు న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ కె. ప్రకాష్ బాబు , మహిళా పి.ఎస్ డి.ఎస్పీ బాలస్వామి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
KADAPA కడప జిల్లా
మంగళవారం
20 జనవరి 2026

## చక్రాల మడుగు వంతెన పై రోడ్డు ప్రమాదం ఒకరు మృతి ఇంకొకరికి గాయాలు



రాజంపేట మేజర్‌న్యూస్: రాజంపేట మండలం లోని చక్రాల మడుగు వంతెనపై సోమవారం రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ రోడ్డు ప్రమాదం లో ఇసుక టిప్పర్ బైకులు ఢీ కొట్టింది.బైక్ పై ఉన్న పెంచల్ రెడ్డి (65) అనే వ్యక్తి అక్కడి కక్కడే దుర్మరణం పాలయ్యారు.బాబు అనే యువకునికి తీవ్ర గాయాలయ్యాయి. బాధితులు రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స చేసుకొని స్వగ్రామం చిన్నిల్లు గారి పల్లెకు వెళుతుండగా ఈ దుర్ఘటన చోటు చేసుకుంది. సంఘటన స్థలానికి పట్టణ పోలీసులు చేరుకొని పంచినామా అనంతరం మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం కొరకు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## రూ 20 వేలు విలువగల ఎలక్ట్రానిక్ గుడి గంట వితరణ



పెద్దతిప్ప సముద్రం: మేజర్‌న్యూస్ : మండల కేంద్రం పిటియంలో వెలసిన ప్రసన్న పార్వతి సమేత వీరు పాక్షేశ్వర స్వామి ఆలయానికి పిటియం వస్తువులు గడ్డం సతీష్ కుమార్ దంపతులు రూ 20 వేల విలువగల ఎలక్ట్రానిక్ గుడిగంట సామగ్రి వితరణ చేసినట్లు శివాలయం నిర్వాకులు సనగరం పట్టాభి రామయ్య తెలిపారు.అలాగే ఆయన ఆధ్వర్యంలో మాఘమాసం మొదటి సోమవారం శివలింగానికి అలంకరణ చేసి పంచామృతాభిషేకం.ఏకవార రుద్రాభిషేకం ప్రత్యక పూజలను నిర్వహించారు. అనంతరం ఆలయానికి హాజరైన భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమం ఆలయ సేవకులు సనగరం పట్టాభి రామయ్య ఏర్పాటు చేశారు.

## కీటక జనత వ్యాధులపై మాధవరం ప్రజలకు అవగాహన సదస్సు



ఒంటిమిట్ట, మేజర్ న్యూస్ : సోమవారం జనవరి 19వ తేదీన మాధవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని డాక్టర్ శివకుమార్ , ఉ సిద్ధవటం సబ్ యూనిట్ అధికారి ఆధ్వర్యంలో ఎస్ కే ఆర్ నగర్, నందు గ్రామ ప్రజలకు కీటక జనత వ్యాధులపై ప్రజలకు అవగాహన సదస్సు ను ఏర్పాటు చేయడం జరిగినది లార్వా ఉత్పత్తి అయిన ప్రదేశాలను గుర్తించి అభిటి బిచ్చకారి చేసి లార్వా ఉండేటి ప్రదేశాలను తొలగించడం జరిగినది ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు మండల సూపర్వైజర్ డి. రమణయ్య, జిమెయిల్ సూపర్వైజర్ జ్యోతికల, పీహెచవతీతీచం కళావతి, ఆరోగ్య కార్యకర్త రాజరాజేశ్వరి, ఆశ కార్యకర్త, ఆదిలక్ష్మి అంగన్వాన్ టీచర్, పాల్గొన్నారు కావున ప్రజలందరూ దోమకాటు బారి నుంచి తప్పించుకొని దోమ పుట్టకుండా చూసే బాధ్యత అందరి పైన ఉంది ఎస్ కే ఆర్ నగర్ గ్రామ ప్రజలందరికీ అవగాహన కలగాలని ఈ అవగాహన సదస్సు కలిగించడం జరిగినది.

## చెత్తతో నిండిపోయిన ఏకశిలా నగరం ఒంటిమిట్ట

### గ్రీన్ అంబాసిడర్ల ఆకలి కేకలు పట్టించుకోని పంచాయతీ సిబ్బంది - పట్టి పట్టనట్టు వ్యవహరిస్తున్న పంచాయతీ సిబ్బంది

ఒంటిమిట్ట, మేజర్ న్యూస్ : భారతదేశంలోనే రెండవ అయోధ్యగా పేరుగాంచిన ఏకశిలా నగరం ఒంటిమిట్ట మండలంలో గత పది దినముల నుండి బస్టాండ్ సర్కిల్లో కోదండ రామయ్య గుడికి వెనక ప్రాంతంలో మరియు బజార్ వీధుల్లో ఒంటిమిట్ట లోని ప్రతి వీధిలోనూ చెత్తతో నిండిపోయింది. పంచాయతీ ఇన్చార్జి కార్యదర్శి పది రోజులపాటు ఉదయం 5 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు గ్రీన్ అంబాసిడర్లచే పని చేయించుకుని జీతాలు ఇస్తామంటూ ఇవ్వకుండా సంక్రాంతి పండుగనాడు గ్రీన్ అంబాసిడర్లు ఫోన్ చేస్తే వారి ఫోన్లు కూడా సమాధానం ఇవ్వడం లేదు అని వాపోయారు. ఇది ఏమిటి అని పంచాయతీ కి సంబంధించిన గ్రీన్ అంబాజిటర్లను ప్రజలు అడుగుగా మాకు గత మూడు నెలల నుండి మాకు





జీతభత్యాలు లేవు అందుకని మేము చెత్తను శుభ్రం చేయడము లేదు అని సమాధానం ఇచ్చారు. గ్రీన్ అంబాసిడర్ అరుణ విలేకరులతో మాట్లాడుతూ గతంలో ఒంటిమిట్ట సచివాలయ కార్యదర్శి సుధాకర్ ఉన్నంతవరకు మాకు జీతాలు సక్రమంగా ఇచ్చే వారిని ఒకవేళ మా జీతాలు లేట్ అయినా సరే ఆయన సొంత డబ్బులు మాకు ఇచ్చేవారు ఇప్పుడు మా ఆకలి కేకలు పట్టించుకునే నాథుడే లేడు అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ అంబాసిడర్లు పాల్గొన్నారు.

## పశు ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

### - ఉప సంచాలకులు మాల కొండయ్య



సంబేపల్లి మేజర్ న్యూస్ : గ్రామాలలో పశు వులకు గొర్రెలకు మేకలకు చికిత్స కొరకు పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తున్నామని రైతులు సద్వినియోగం చేసుకోవాలని పశుసంవర్ధక శాఖ ఉప సంచాలకులు మాలకొండయ్య తెలిపారు. సోమవారం మండలంలోని గొల్లపల్లిలలో నిర్వహిస్తున్న పశు ఆరోగ్య శిబిరాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ శిబిరాల ద్వారా గొర్రెలకు మేకలకు నట్టల నివారణ మందులు తాపిస్తున్నట్లు తెలియజేశారు. పశు వులకు గర్భకోశ వ్యాధులకు చికిత్స చేస్తున్నట్లు తెలిపారు దూడలకు సామూహిక బాహ్యపరాన్న జీవుల మందు పిచికారి చేస్తున్నట్లు తెలిపారు కడుపు లోపల ఉండే పరాన్న జీవుల కొరకు బోలెస్ టాబ్లెట్లు వేస్తున్నట్లు తెలిపారు. పశువులకు గొర్రెలకు మేకలకు తప్పక ప్రతి రైతు ఇన్సూరెన్స్ చేయించుకోవాలని తెలిపారు. రైతులు పశు సంవర్తక శాఖ ఆధ్వర్యంలో జరిగే వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మోటకట్ల పశువైద్యశాల పరిధిలోని గొల్లపల్లి నందు 150 పశువులకు,30 దూడలకు సామూహిక బాహ్య పరాన్న జీవుల మందు పిచికారి అంతర పరాన్న జీవుల కొరకు బోలస్ టాబ్లెట్లు తినిపించినట్లు తెలిపారు.30 పశువులకు గర్భకోశ వ్యాధులకు చికిత్స చేశారు. పిఎన్ కాలనీ నందు 1200 కు పైగా గొర్రెలు మేకలకు నట్టల నివారణ మందులు తాపించారు. ఈ కార్యక్రమంలో పశు సంవర్ధక శాఖ సహాయ సంచాలకులు శ్రీధర్ రెడ్డి డాక్టర్లు పి లక్ష్మీనారాయణ,వి రెడ్డి ధ్యాన, ప్రసాద్ నాయక్ సిబ్బంది ఈశ్వర్ రెడ్డి, మహాదేవ,తేజ, రాంప్రసన్న, ప్రసాద్, మహేష్,మహర్షి, నాగజ్యోతి,ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## నేటి దినపత్రిక సూర్య ఆవిష్కరించిన ఎస్సై



కేవి పల్లి మేజర్ న్యూస్ : పీలేరు నియోజకవర్గం కె.వి పల్లి మండలం సబ్ ఇన్స్పెక్టర్ వెంకట శివ కుమార్ తన స్టేషన్లో సూర్య క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాలను నిర్భయంగా స్వేచ్ఛగా ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ దినదినాభివృద్ధి చెందుతూ అందరి ఆదరాభిమానాలను చూరగొంటున్న పత్రిక అని వచ్చే రోజులలో ఈ పత్రిక మూడు పువ్వులు ఆరు కాయలు లాగా ఎదగాలని ఆయన తెలిపారు. ఏఎసచవతీతీచ వెంకటస్వామి, మరియు సిబ్బంది పాల్గొన్నారు

## జిల్లాలో చేప పిల్లల ఉత్పత్తి కొరత శ్రద్ధ చూపని మత్స్యశాఖ

పీలేరు మేజర్ న్యూస్ : గత సంవత్సరం మే నెల నుండి నవంబర్ వరకు కురిసిన వర్షాలతో చెరువులు కుంటలు ప్రాజెక్టులు పూర్తిగా నిండాయి భూగర్భ జలాల నీటిమట్టం పెరిగింది. సాగునీటికి తాగు నీటికి కొరత లేదు. రైతులు అన్ని రకాల పంటలతో పాటు పాడి పశువులకు ? పశుగ్రాసం పంటను కూడా పండించుటకు సిద్ధమయ్యారు . జిల్లాలో ఐదు నెలల నుండి సంవత్సరం వరకు నీటి నిల్వలో ఉండే చెరువులు ప్రాజెక్టులు ఉన్నాయి. ఇందులో ప్రధానమైనవి పించా ప్రాజెక్ట్ నిమ్మలపల్లి ప్రాజెక్ట్ గాలివీడు మండలంలోని వెలిగల్లు ప్రాజెక్టు ప్రధానమైనవి. ఈ ప్రాజెక్టులలో సంవత్సరం వరకు నీటి నిల్వలు ఉంటాయి. మిగిలిన చెరువులు నీటిపారుదల శాఖ పరిధిలో ఉన్నాయి. ప్రతి ప్రాజెక్టుకు ? ప్రతి చెరువుకు నీటి సంఘాలు ఉన్నాయి. ఈ సంఘాలలో బెస్త కులస్తులచే ప్రధాన పాత్ర ప్రతి సంవత్సరం జనవరి నుండి ఫిబ్రవరి వరకు సంఘాల వారు చెరువులను వేలం పాడుకొని చేప పిల్లలను తెచ్చి వదులుకుంటారు. చెరువుల కింద ఉన్న ఆయకట్టు భూములలో పంటలను వేసుకునే రైతులు చెరువు కట్ట మధ్యలో ఉన్న తూము ద్వారా నీటిని విడుదల చేస్తుంటారు. చెరువులలో ప్రాజెక్టులలో చేప పిల్లలను వదిలిన తర్వాత వాటి జాగ్రత్తలపై సంఘాల వారు చూస్తూ ఉంటారు. పీలేరులో చేప పిల్లల ఉత్పత్తి ఉన్నది. 10 సంవత్సరాలకు మునుపు ఇక్కడ ఉత్పత్తి అయిన చేప పిల్లలను సంఘాల ద్వారా చెరువులలో వదులుతుంటారు. అయితే గత రెండు సంవత్సరాలుగా ? పీలేరు లో ఉన్న కేంద్రంలో పిల్లల ఉత్పత్తి చేసి గాలివీడు మండలంలోని వెలిగల్లు ప్రాజెక్టు, సోమ శిల ప్రాజెక్టులులో మాత్రమే చేప పిల్లలు వదులుతున్నారు. ఈ సంవత్సరం కూడా రెండు ప్రాజెక్టులలో పీలేరులో పెంచిన 7 లక్షల పిల్లలను వదిలారు. నీటి సంఘాలు మాత్రం గుంటూరు ఒంగోలు ప్రాంతాలకు వెళ్లి అక్కడ చేప పిల్లను కొనుగోలు చేసి ఆయా చెరువులలో వదులుతూ ఉంటారు. ఇప్పటివరకు తమిళనాడు ప్రాంతానికి చెందిన చేపలను ఐస్ బాక్సులలో తెచ్చి అమ్ముతున్నారు. కిలో చేప 150 రూపాయలు నుండి 200 రూపాయలు వరకు అమ్ముతున్నారు. ఇక్కడ మత్స్యశాఖ కార్యాలయం ఉన్నప్పటికీని చేప పిల్లల సరఫరా పై శ్రద్ధ చూపడం లేదు. ఇప్పటికే చాలా సంఘాలు చేప పిల్లలను కొనుగోలు చేసి ఆయా చెరువులలో కుంటలలో వదిలారు. బతికిన చేపలు మదనపల్లి జిల్లాలో కిలో 100 కే దొరికే అవకాశం ఉన్నది.

## నిజాలను నిర్భయంగా రాస్తున్న నేటి దినపత్రిక సూర్య




పీలేరు మేజర్ న్యూస్ : నేటి సమాజంలో పెరుగుతున్న అవినీతి అక్రమాలపై ఉన్నది ఉన్నట్టుగా రాస్తున్న నేటి దినపత్రిక సూర్య అని తాసిల్దార్ శివకుమార్ తెలిపారు. సోమవారం తన కార్యాలయంలో 20 26 సంబంధించి సూర్య క్యాలెండర్ ను ఆయన తన కార్యాలయంలో ఆవిష్కరించారు. అనతి కాలంలోనే 19వ సంవత్సరంలోకి అడుగెడి తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతో పాటు తమిళనాడు కర్ణాటక న్యూఢిల్లీలో కూడా మొత్తం 19 ఎడిషన్లలో నడపబడుతున్నదని గ్రామస్థాయి నుండి ప్రపంచ స్థాయి వరకు అన్ని రంగాలకు సంబంధించి వార్తలు రాస్తూ పాఠకులకు ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉన్నదని పత్రిక అనేది దేశానికి మూడవ స్తంభం లాంటిదని శివకుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిటి ప్రసాద్, పౌరసరఫరాల శాఖ డిటి విజయ్ కుమార్ రెడ్డి, ఆరచవతీతీచ మురుగయ్య, సీనియర్ సహాయకులు వెంకటేశ్వరయ్య మరియు విఆర్వోలు పాల్గొన్నారు.

## దార్శనికుడు ప్రజాకవి, సంఘ సంస్కర్త యోగివేమన

### యోగివేమన జయంతి సందర్భంగా నివాళులర్పించిన ఎస్.పి



కడప క్రైమ్ మేజర్ న్యూస్: తెలుగు సాహితీ, సామాజిక చరిత్రలో తనదైన ముద్ర వేసిన మహనీయుడు యోగి వేమన అని జిల్లా ఎస్.పి నచికేత్ విశ్వనాథ్ కొనియాడారు. సోమవారం యోగి వేమన జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్.పి యోగి వేమన చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్.పి మాట్లాడుతూ 350 సంవత్సరాల క్రితమే సమాజంలోని మూఢాచారాలను నిర్మూలనకు కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త అని, యోగి వేమన మన జిల్లాకు చెందిన వ్యక్తి కావడం గర్వకారణమన్నారు. విశ్వదాభిరామ వినురవేమా అంటూ ఆయన చెప్పిన నీతి సూత్రాలు అనుసరణీయమన్నారు. వేమన ఆవిష్కరించిన నైతిక విలువలను యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్.పి కె.ప్రకాష్ బాబు, ఏ.ఆర్ అదనపు ఎస్.పి బి.రమణయ్య, ఆర్.ఐ లు శివరాముడు, శ్రీశైల రెడ్డి, సోమశేఖర్ నాయక్, ఆర్.ఎస్.ఐ లు, పోలీస్, డి.పి.ఓ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏపీజీబీ ఖాతాదారుల కుటుంబ సభ్యులకు రెండు లక్షల బీమా చెక్కు అందజేత

### - ఏపీజీబీ మేనేజర్ కొనిదెల నాగేశ్వరరావు



దువ్వూరు, మేజర్ న్యూస్ : గుడిపాడు గ్రామంలో ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ బ్యాంకు ఖాతాదారులు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన వారి కుటుంబ సభ్యులకు రెండు లక్షల రూపాయల చెక్కు అందజేసినట్లు గుడిపాడు ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ నాగేశ్వరావు తెలిపారు. మండల పరిధిలోని గుడిపాడు గ్రామంలోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ ఆధ్యర్యంలో ఏపీజీబీ ఖాతాదారులు కుప్పన్నగారి శివశంకర్ రెడ్డి కుటుంబ సభ్యులకు సోమవారం బ్యాంకు మేనేజర్ కొణిదెల నాగేశ్వరరావు రూ. 2 లక్షల బీమా చెక్కునువారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ ప్రతి ఖాతా దారుయుడు ప్రధాన మంత్రి జీవన జ్యోతి భీమా యోజన లో 436మరియు సురక్ష యొజన రూ. 20- బీమాను నమోదు చేసుకొని ఈ పథకాలను సద్వినియెగాం చేసుకోవాలని అయన తెలిపారు. కార్యక్రమంలో బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ ప్రశాంతి, ఫీల్డ్ ఆఫీసర్ సుధీర్ బాబు, క్యాషియర్ శివ, బీసీ సుబ్బరాయుడు బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## వేమన పద్య పోటీలలో లాలిత్యా రెడ్డి ప్రతిభ



సింహాద్రిపురం మేజర్ న్యూస్: కడప నగరంలో మహాకవి యోగివేమన జయంతిని పురస్కరించుకొని సోమవారం నిర్వహించిన వేమన పద్య పోటీలలో లాలిత్యా రెడ్డి ప్రతిభ చూపారు. సింహాద్రిపురం శ్రీ మేధా హైస్కూల్లో 6వ తరగతి చదువుతున్న లాలిత్యా రెడ్డి వేమన పద్య పోటీలలో పాల్గొన్నారు. ఈ పోటీలలో లాలిత్యా రెడ్డికి తృతీయ బహుమతి లభించింది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన బహుమతి ప్రధాన ఉత్సవ కార్యక్రమాలలో రెడ్డి సేవా సమితి అధ్యక్షులు లెక్కల కొండారెడ్డి, మల్లికార్జున రెడ్డి, చిన్మయ మిషన్ అధ్యక్షులు స్వామీజీ చేతుల మీదుగా నగదు బహుమతితో పాటు ప్రశంసా పత్రం, వేమన జ్ఞాపికను బహుకరించారు. వేమన పద్యాలలో ప్రతిభ కనపరిచిన లాలిత్యా రెడ్డిని శ్రీ మేధా హై స్కూల్ కరస్పాండెంట్ చంద్రశేఖర్ రెడ్డి తదితరులు అభినందించారు.

## వృత్తి నైపుణ్యం పెంపొందించుకుని మెరుగైన సేవలందించండి



కడప క్రైమ్ మేజర్ న్యూస్ : విధుల్లో వృత్తి నైపుణ్యం పెంపొందించుకుని ప్రజలకు మరింత మెరుగైన సేవలందించాలని ఏ.ఆర్ అదనపు ఎస్.పి బి. రమణయ్య ఏ.ఆర్ పోలీసు సిబ్బందికి సూచించారు. జిల్లా సాయుధ పోలీసు బలగాలకు రెండు వారాల పాటు నిర్వహించే మొబలైజేషన్ కార్యక్రమాన్నిజిల్లా ఎస్.పి నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు ఆయన సోమవారం స్థానిక పోలీసు పెరేడ్ గ్రౌండ్ లో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏ.ఆర్ అదనపు ఎస్.పి మాట్లాడుతూ పోలీసులు చేసే ప్రతీ పనిలోనూ ఎంతో నేర్పరితనం, సమయస్ఫూర్తి, నైపుణ్యంతో కూడుకుని ఉంటాయన్నారు. ఇతర ఉద్యోగాల కంటే పోలీసు ఉద్యోగం భిన్నంగా ఉంటుంది. ప్రజలు మనపై పెట్టుకున్న ఆశలు ఏమాత్రం సడలకుండా క్రమశిక్షణతో మెలగాల్సి ఉంటుందన్నారు. ఏ.ఆర్ సిబ్బందికి ప్రతీ ఏటా మొబలైజేషన్ కార్యక్రమం నిర్వహించి విధుల్లో నైపుణ్యం, ఫిజికల్ ఫిట్ నెస్ ను మెరుగుపరచడం ఆనవాయితీగా వస్తోందన్నారు. అంతేకాకుండా...ఉద్యోగంలో చేరే ముందు శిక్షణలో నేర్చుకున్న తర్ఫీదు అంశాలను మరోసారి గుర్తు చేసుకుంటూ మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దుకునేందుకు ఈ కార్యక్రమాలు ఉపయోగపడతాయన్నారు. తక్కువ శ్రమతో ఎక్కువ ఫలితాలిచ్చే విధంగా సామర్థ్యాలను పెంపొందించుకోవాలన్నారు. బి.డి టీం, ప్రిజనర్స్ ఎస్కార్ట్ , పి.ఎస్.ఒ లు, డ్రైవర్స్ , తదితర సిబ్బంది బాగా మెరుగుపరుచుకోవాలన్నారు. ఫైరింగ్ , డ్రిల్ , కవాతు, మాబ్ కంట్రోల్ , ప్రముఖుల బందోబస్తు, తదితర విధులు మరింత సమర్థవంతంగా నిర్వహించేలా శిక్షణ ఇస్తామన్నారు. ఇదే సమయంలో మొబలైజేషన్ కు వచ్చిన సిబ్బంది సంక్షేమం, ఆరోగ్య సమస్యలపై కూడా దృష్టి సారించామన్నారు. ఈకార్యక్రమంలో ఆర్.ఐ లు శివరాముడు, శ్రీశైల రెడ్డి, సోమశేఖర్ నాయక్, ఆర్.ఎస్.ఐ లు వెంకటేశ్వర్లు, స్వామినాయక్, చూడామణి, ఓబులేసు, శ్రీనాథ్, ఏ.ఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

## విబి జి రామ్ జీ చట్టం వద్దు మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టానే అమలుపరచాలి

### కాంగ్రెస్ పార్టీ పులివెందుల నియోజకవర్గ ఇన్‌చార్జ్ ములంరెడ్డి ధ్రువకుమార్‌రెడ్డి



పులివెందుల మేజర్ న్యూస్: సోమవారం పులివెందుల నియోజకవర్గం పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని (నగరి గుట్ట) క్రిస్టియన్ కాలనీలో పులివెందుల పట్టణ అద్యక్షులు భోనాల ఖాదర్ వల్లి, పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ మహిళా అద్యక్షులు విజయ, ఉపాద్యక్షులు చంద్రబాబు లతోకలిసి విబి జీ రామ్ జి చట్టం వద్దు మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టం అమలు పరచాలని కాంగ్రెస్ పార్టీ పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ మూలంరెడ్డి ధ్రువకుమార్‌రెడ్డి కోరారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ఉంటే కేంద్రం 90% నిధులు రాష్ట్ర ప్రభుత్వం 10% మాత్రమే నిధులు ఇస్తున్నందువల్ల ఇప్పటివరకు ఇబ్బంది జరగకుండా ఉపాధి కూలీలకు పని దొరకడమే కాకుండా కూలీల సొమ్ము ఎవరి బ్యాంకు ఖాతాలో వాళ్లకు వచ్చేవి అన్నారు అది కాకుండా విబి జీ రామ్ జీ చట్టం అమలు అయితే కేంద్రం 60 శాతం రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం నిధులు సమకూర్చాలి అందువల్ల రాష్ట్రాలు ఈ రుణాన్ని చెల్లించలేక ఉపాధి హామీ పథకాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తారన్నారు అనంతరం ఉపాధి హామీ కూలీలతో సంతకాలు సేకరించి తీర్మానించారు ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీను, సాయి కుమార్,లోకేష్,శ్యామ్, సిల్వ కుమార్, తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## నేడు దువ్వూరులో శ్రీవాసవి ఆత్మార్పణ మహోత్సవం

### - కన్యకా పరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు - ఆర్యవైశ్య కమిటీ అధ్యక్షులు - అరవేటి సుబ్బారావు



దువ్వూరు మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన దువ్వూరులో వెలసిన శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో నేడు మంగళవారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆత్మార్పణ మహోత్సవంను భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించనున్నట్లు ఆర్యవైశ్య కమిటీ మండల అధ్యక్షులు అరవేటి సుబ్బారావు సోమవారం తెలిపారు, మాఘ శుద్ధ విదియ పర్వదినాన్ని పురస్కరించుకొని ఉదయం 6 గంటలకు అమ్మవారికి పంచామృతాభిషేకం నిర్వహిస్తారని పేర్కొన్నారు, అనంతరం ఉదయం 8 గంటలకు ప్రత్యేకంగా లక్షార్చన కార్యక్రమం జరుగుతుందని తెలిపారు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు, ఈ మహోత్సవంలో ప్రధాన ఘట్టంగా ఉదయం 10.30 గంటలకు అమ్మవారి హోమగుండ ప్రవేశం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు నిర్వాహకులు వివరించారు, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆత్మార్పణ మహోత్సవం సందర్భంగా ఆలయాన్ని పుష్పాలతో సుందరంగా అలంకరించడంతో పాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపడతామని ఆలయ అర్చకులు గొల్లపిన్ని లక్ష్మీ నరసింహామూర్తి శర్మ తెలిపారు, ఈ మహోత్సవానికి అందరూ ఈ పవిత్ర కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని వారు తెలిపారు. అమ్మవారి శాలకు వచ్చే భక్తులందరూ సాంప్రదాయ దుస్తులు ధరించి రావాలని వారు తెలిపారు.

## యోగి వేమన 101 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించిన అఖిలభారత రెడ్డి సంఘం..!




బద్వేల్ మేజర్ న్యూస్ : అఖిలభారత రెడ్డి సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఉదయం బద్వేలు పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల కార్యాలయంలో ఏర్పాటు చేసిన యోగి వేమారెడ్డి 101 వ జయంతి కార్యక్రమాన్ని అఖిలభారత రెడ్డి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగేండ్ల వెంకటసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేమన శతకం తెలుగు సాహిత్యంలో ఓ కీర్తి కిరీటం అని అలాగే యోగి వేమారెడ్డి పేరు తెలియని వారు ఉండరని ప్రాథమిక విద్య తెలుగు వాచకంలో వేమన పద్యం పాఠ్యాంశం తప్పనిసరిగా ఉంటుందని తెలుగు సాహిత్యంలో ఓ కీర్తి కిరీటమని ఆయన అన్నారు 17 వ శతాబ్దంలో ఆనాటి సమాజంలోని అసమానతలను తొలగించుటకు తనదైన శైలిలో పద్యాలతో అప్పటి సామాజిక పరిస్థితులపై ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చేందుకు ప్రయత్నం చేశారని తెలిపారు అనంతరం విశ్రాంత తెలుగు ఉపాధ్యాయులు గడి పుల్లమ రాజు మాట్లాడుతూ వేమన అక్షరాయుధంతో సామాజిక విప్లవం తెచ్చిన సహజ కవి అని ఈయన మూడు వేలకు పైగా పద్యాలు రచించిన మహాకవి అని కులమతాలకు అతీతంగా అందరిని అభిమానించేవాడని ఆయన కొనియాడారు అనంతరం విశ్రాంత ఉద్యోగులు రామసుబ్బయ్య, ముండ్లపాటి పిచ్చయ్య ఇరువురు సంయుక్తంగా మాట్లాడుతూ యోగి వేమారెడ్డి తన జీవితంలో కొన్ని అసమానతలను తొలగించుటకు ఎంతగానో ప్రయత్నించారని వారి పేరు మీద పాఠ్యపుస్తకంలో ఒక పాఠ్యాంశం ఉండేదని మన చిన్నతనంలో ప్రతి ఒక్కరం వాటిని చదువుకున్న వారమేనని వారన్నారు . అనంతరం అఖిలభారత రెడ్డి సంఘం క్యాలెండర్లను ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో అఖిల భారత రెడ్డి సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చవ్వా వెంకట రామారెడ్డి, ఉపాధ్యక్షులు బిజివేముల మోహన్ రెడ్డి విశ్రాంత ఉద్యోగులు పుల్లయ్య, ఊరిబిండి నారాయణరెడ్డి, వాకమల్ల రాఘవరెడ్డి, ప్రభాకర్ రాజు, గంగన్న, ఆనందరావు, ప్రసాద్, శ్రీనివాసులు రెడ్డి, సుబ్బరాయుడు, నాగ మల్లారెడ్డి, బిజెపి నాయకులు సుధాకర్ రెడ్డి, ఎమ్మార్పీఎస్ నాయకులు శికామణి తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## రామాపురంలో ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు



రాజంపేట రూరల్ మేజర్న్యూస్ : రాజంపేట మండలం గుండ్లూరు గ్రామపంచాయతీ రామాపురంలో ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత పశువైద్య ఆరోగ్య శిబిరాలు చేపట్టడంతో సోమవారం ఏ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వై. విజయభాస్కరరావు మాట్లాడుతూ గొర్రెలు, మేకలు, దూడలకు నట్టల నివారణ మందులు వేయడం జరిగిందని, ఎదకురాని చూడు నిలవని పశువులకు అవసరమైన పరీక్షలు చేయడం జరిగిందని, గొర్రెలు, మేకలకు ఉచిత బొబ్బ వ్యాధి నిరోధక టీకాలు వేయడం జరిగిందన్నారు. అలాగే పశువుల శాస్త్రీయ యాజమాన్యంపై అవగాహన కల్పించి గేదెలకు ఆవులకు 85% రాయితీపై బీమా పశుసంవర్ధక శాఖ అమలు చేస్తున్న వివిధ రకాల సంక్షేమ కార్యక్రమాలపై పశువుల యజమానులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాలు సోమవారం నుండి ఈనెల 31వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని కావున ఈ కార్యక్రమాన్ని పాడిపశుల యజమానులు చేసుకోవాలన్నారు. రామపురం గ్రామంలో దాదాపు 900 జీవాలకు ఉచిత నివారణ మందులు తప్పించడం జరిగిందని, 94 పశువులకు చికిత్సలు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ చర్లపల్లి పశువైద్యాధికారి డాక్టర్ కే భాగ్యవతి, జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ వరదయ్య , లైవ్ స్టాక్ అసిస్టెంట్ రమేష్, వెటర్నరీ అసిస్టెంట్లు గంగరాజు, ప్రియాంక , పవన్, రాజేంద్ర పాల్గొన్నారు.

## నూతన ఎస్సైగా వెంకట రమణ బాధ్యతల స్వీకరణ



మైదుకూరు మేజర్ న్యూస్: మైదుకూరు అర్బన్ పోలీస్ స్టేషన్ నూతన ఎసచవతీతీచ గా బాధ్యతలు చేపట్టిన కత్తి వెంకట రమణ.రాజుపాలెం పోలీస్ స్టేషన్ నుండి బదిలీ పై మైదుకూరు స్టేషన్ లో ఎస్ ఐ వెంకట రమణ బాధ్యతలు తీసుకున్నారు.

## అజరామరం వేమన పద్యం



నందలూరు మేజర్ న్యూస్: తెలుగు జాతి ఉన్నంత వరకు అజరామరమైన వేమన పద్యం ప్రజల నాలుకలపై నాట్యం చేస్తూనే ఉంటుందని ప్రధానోపాధ్యాయులు గంగనపల్లి వెంకటరమణ అన్నారు. మండలంలోని నాగిరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు బాలికల జూనియర్ కళాశాలలో సోమవారం ప్రధానోపాధ్యాయులు గంగనపల్లి వెంకటరమణ అధ్యక్షతన వేమన జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన సామాన్యానికి తెలిసిన విషయాన్ని పద్యంలోని మొదటి రెండు పాదాలలో చెప్పి, మూడో పాదంలో దానిని సమన్వయం చేస్తూ లోక రీతులు అనే నీతులు చెప్పిన వేమన ఆ చంద్ర తారార్కం నిలిచి ఉంటారని ఆయన పేర్కొన్నారు. ప్రజాకవి యోగివేమన తన పద్యాలతో విశ్వకవిగా వెలుగుందారని ఆయన శ్లాఘించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గ్లోరీ కిరణ్ ఉజాల, నాగిశెట్టి లక్ష్మీనారాయణ, బోగా వెంకటసుబ్బయ్య, విజయ కుమారి, గౌరీ, గీత, మస్తాన్, ఆర్.వి. రమణమ్మ, రాజేంద్ర, గొంటుముక్కల వెంకటరమణ, సురేష్, సంపత్ పవన్ కుమార్, గాయత్రీ దేవి, డాక్టర్ శర్వాణి, షాకీర్ హుస్సేన్, పెంచలయ్య, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కల్తీ మద్యం తాగి ఇద్దరు మృతి చెందిన వార్త అవాస్తవం.... ఎక్సైజ్ సిఐ సుబ్బారెడ్డి



కేవి పల్లి మేజర్న్యూస్ : పీలేరు నియోజకవర్గం కె.వి పల్లి మండలం బండ వడ్డిపల్లిలో 17వ తేదీ సాయంత్రం కల్తీ మద్యం తాగి ఇద్దరు మృతి చెందిన సంఘటనలో వాస్తవం లేదని, ఒక దినపత్రికలోనూ ఛానల్లోనూ వచ్చిన వార్తలలో ఏమాత్రం నిజం లేదని పీలేరు ఎక్సైజ్ సీఐ సుబ్బారెడ్డి సోమవారం సాయంత్రం తెలిపారు. మణికుమార్, పుష్పరాజ్ తో పాటు మరో నలుగురు యువకులు కలిసి సంక్రాంతి పండుగ సందర్భంగా రెండు రోజుల నుండి మద్యం సేవిస్తూ వచ్చారని శనివారం మధ్యాహ్నం కె.వి పల్లి లోని మద్యం దుకాణంలో 19 బడ్ వైజర్ టిన్ బాటిల్స్ కొనుగోలు చేసి తీసుకెళ్లారు. 6 మంది కలిసి మద్యం సేవించారు. ఇందులో మణికుమార్, పుష్ప రాజ్ అను ఇద్దరూ పోటాపోటీగా పందెం వేసుకుని మద్యం సేవించారు. సాయంత్రం ఇంటికి వెళ్లే సమయంలో మీరు ఇద్దరి కి ఎక్కువైనది మద్యం మత్తు ఎక్కువయ్యి అస్వస్థతకు గురయ్యారు. వెంటనే వారిద్దరిని ఆ నలుగురు యువకులు కె.వి పల్లి లోని ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అందులో ఒకరు మృతి చెందినట్లు నిర్ధారణ చేసుకున్నారు. మరొకరిని పీలేరు ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లి గా వారు ప్రభుత్వ వైద్యశాలకు తీసుకెళ్ళమని సలహా ఇచ్చారు. వారు ప్రభుత్వ ఆసుపత్రిలో తీసుకెళ్లి చికిత్స చేస్తూ ఉండగా మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. నేను కే పల్లి లో ఉన్న మద్యం షాపులు వెళ్లి తనిఖీ చేయగా బడ్ వైజర్ టిన్ బ్యాచ్ నెంబర్ 46 లో ఉన్న బాటిల్స్ ను తనిఖీ చేయగా వాటి కాల పరిమితి ఏప్రిల్ 11వ తేదీ 2026 వరకు ఉందని ఇందులో ఎలాంటి కల్తీ జరగలేదని ఇతర పత్రికల్లో వచ్చిన వార్తలలో వాస్తవం లేదని సుబ్బారెడ్డి తెలిపారు.

## మా ఊరి భూములు కాపాడండి మేడం



పెనగలూరు మేజర్ న్యూస్ : పెనగలూరు మండల రెవెన్యూ అధికారులు తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్నప్పటికీ వారు ప్రవర్తనంలో మాత్రం ఎలాంటి మార్పు కనపడటం లేదు అని కొండూరు పంచాయతీలో కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూమిని భూకబ్జాదారులు కొల్లగట్టుతున్నప్పటికీ రెవెన్యూ అధికారులు మాత్రం వారికి ఏమీ పట్టనట్టు చూస్తూ ఊరుకోవడం పట్ల ఇండ్ల పార్థసారథి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు ప్రభుత్వ భూములు కాపాడాల్సిన అధికారులు కాపాడకపోగా పత్రికలోను మరియు అనేక సార్లు అర్జీలు ద్వారా తహసిల్దార్ కి తెలియజేసినప్పటికీ నిర్లక్ష్యంగా వ్యవహరించడం వాళ్ల స్వార్థ ప్రయోజనాల కోసం వాళ్ల స్వలాభం కోసం కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూములు ఇలా కొండూరు పంచాయతీ పరిధిలో విలువైన ప్రభుత్వ సంపదను భూకబ్జార్దారులు కొల్లగొడుతున్నప్పటికీ వీరిలో చలనం లేకపోవడం పట్ల అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి వీళ్ళ ముడుపుల కోసం ప్రభుత్వ భూమిని తాకట్టు పెట్టడం ఏమిటని మండల పరిధిలో విచ్చలవిడిగా కబ్జాలు జరుగుతున్నప్పటికీ కబ్జాదారులపై ఎలాంటి చర్యలు తీసుకున్న పాపాన్ని పోలేదని అంటే పెనగలూరు మండలంలోని ప్రభుత్వ భూములు కబ్జాలను ప్రోత్సహిస్తున్నారా అని అర్థం కావడం లేదు పెనగలూరు మండలానికి భూ ఆక్రమణ చట్టం వర్తించదా లేక అధికారులు భూ కబ్జాదారులతో కుమ్మక్కై ఇలా చేస్తున్నారా అని పార్థసారథి విమర్శించారు తహసిల్దార్ కార్యాలయంలోనే కబ్జాదారులు ఉదయం నుంచి సాయంత్రం వరకు కార్యాలయంలో కూర్చొని రాత్రులు పగులు ఇలా ప్రభుత్వ భూమిని చదును చేస్తూ ఉన్న తహసిల్దార్ పట్టించుకోకపోవడంలో అర్థం ఏమిటి? ఆ చదును చేసుకున్న భూమిని డీకేటి రిజిస్టర్ లో సైతం ఎక్కించడం ఏమిటి? రాత్రికి రాత్రి డీకేటి లిస్టులో పేర్లు బయటపడడం వాటిపై తహసిల్దార్ నీ వివరణ కోరెందుకు కార్యాలయానికి వెళితే కనీసం సరైన స్పందన లేకపోవడం నిర్లక్ష్య సమాధానం చెప్పడం బాధాకరం కావున ఇప్పటికైనా ఉన్నత అధికారులు పెనగలూరు మండలంలో జరిగిన భూకబ్జాలపై ఒక సీనియర్ ఐఏఎస్ స్థాయి అధికారి తో విచారణ జరిపి పెనగలూరు మండలంలోని విలువైన ప్రభుత్వ భూములు కాపాడవలసిందిగా ఆయన తిరుపతి జిల్లా కలెక్టర్ ని కోరారు

## ఎర్రగుంట్ల ఎస్సై- 2 గా హనుమంతు బాధ్యతలు స్వీకరణ



ఎర్రగుంట్ల మేజర్న్యూస్ : స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్ఐ-2గా హనుమంతు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రొద్దుటూరు 3 టౌన్ ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న ఎస్సై హనుమంతు సాధారణ బదిలీల్లో భాగంగా ఎర్రగుంట్ల కు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రజలకు అందుబాటులో ఉంటూ శాంతి భద్రతలు పరిరక్షించడానికి కృషి చేస్తానని, శాంతి భద్రతల పరిరక్షణ ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. అసాంఘిక కార్యక్రమాలపై దృష్టి సారిస్తామని తెలిపారు. పోలీస్ సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## జాతీయ రహదారి నుండి కనెక్టివిటీ రోడ్డు మంజూరు కొరకు వినతి



నందలూరు మేజర్ న్యూస్: కడప నుండి రేణిగుంట వరకు నూతనంగా నిర్మించబోతున్న జాతీయ రహదారి నుండి మండల కేంద్రానికి మరియు ఒంటిమిట్టకు వెళ్లుటకు ప్రస్తుతమున్న రహదారికి కనెక్టివిటీ రోడ్డు ఏర్పాటు చేయాలని నందలూరు లయన్స్ మరియు వాకర్స్ క్లబ్సచవతీతీచధ్వర్యంలో ప్రతినిధులు మరియు స్థానిక యువత కలిసి ఇవాళ రాజంపేట జనసేన పార్టీ పార్లమెంట్ ఇంచార్జ్ ఎల్లటూరు. శ్రీనివాసరాజు ను కలిసి వినతి పత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీటీడీలో విలీనమైన నందలూరు సౌమ్యనాథ స్వామి దేవస్థానం మరియు ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి ఆలయం లకు పెద్ద ఎత్తున రాష్ట్రంలోని జిల్లాల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు వచ్చి దర్శించుకోవడం జరుగుతుందని, ఈ క్రమంలో నందలూరు ఆల్విన్ ఫ్యాక్టరీ నుండి మంటపంపల్లి మధ్యలో కనెక్టివిటీ రోడ్ ఉన్నట్లయితే ఇటు సౌమ్యనాథ స్వామి ఆలయం మరియు కోదండరామస్వామి ఆలయాలకు భక్తులు వెళ్లి దర్శించుకొనుటకు ఉపయోగకరంగా ఉంటుందని తద్వారా కనెక్టివిటీ రోడ్ ఉండటం వలన స్థానికంగా కొంత అభివృద్ధి కూడా జరిగే అవకాశం ఉందని కావున రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకువెళ్లి తప్పనిసరిగా కనెక్టివిటీ రోడ్డు మంజూరు చేయటానికి మీ సహకారం అందించాలని శ్రీనివాసరాజు ని క్లబ్స్ ప్రతినిధులు కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ శివరామ రాజు, మాజీ సర్పంచ్ సమ్మెట శివ ప్రసాద్, వాకర్స్ క్లబ్ సభ్యులు మన్నెం రాం మోహన్, కర్రా మణి, మొదపోతుల రాము, సుధీర్, గంగాధర్, శివ శంకర్ , మారయ్య, కృష్ణ కుమార్, పాటూరు రమేష్, జయచంద్ర, త్యాగరాజు, వెంకటేష్, బద్రి రమేష్, రాఘవ, రేగిమడుగుల హేమంత్, రవి, అజయ్, నరసింహ, ఇమ్రాన్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు గొర్రెలకు మేకలకు నట్టల నివారణ కార్యక్రమం



ఒంటిమిట్ట, మేజర్ న్యూస్ : ఒంటిమిట్ట మండలంలోని నర్వకటి పల్లి గ్రామంలో సోమవారం నాడు పశు వైద్య శిబిరం కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పశువులకు గొర్రెలకు మేకలకు సాధారణ చికిత్సలు. గర్భ పరీక్షలు. పెద్ద పశువులకు నట్టల నివారణ మందులు త్రాపించడం వంటి కార్యక్రమాలు నిర్వహించారు ముఖ్యంగా పశు వైద్య శిబిరాలలో పశువులకు మేకలకు గొర్రెలకు నక్కల నివారణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ స్వాతి. లక్ష్మీ. నాయక్. మూర్తి పాల్గొన్నారు.

# స్వయంభూ శ్రీ లక్ష్మీనరసింహ స్వామి నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

## ప్రధాన అర్చకుడు పెంచలయ్య స్వామి



బద్వేల్ మేజర్‌న్యూస్: బద్వేల్ నియోజకవర్గంలో వల్లెల వారి పల్లెలో వెలసిన స్వయంభూగా వెలసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి నూతన క్యాలెండర్ ఆవిష్కరణను దేవస్థానం నిర్వాహకుల ఆధ్వర్యంలో శ్రీ పద్మావతి మెడికల్ స్టోర్ నందు దేవస్థానం క్యాలెండర్ ను ప్రముఖ చర్మవ్యాధి నిపుణులు డాక్టర్ చీ రమేష్ (కర్నూలు) మరియు శ్రీరామ బుక్స్ ఢ శానిటరీ అధినేత రామ్ లక్ష్మణ్ రాజు కార్తికేయ మార్ట్ అధినేత సురేష్ రాజు, శ్రీ పద్మావతి మెడికల్ స్టోర్ అధినేత దర్శి సుబ్బరాజ గారి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగినది అని ప్రధాన అర్చకులు పెంచలయ్య స్వామి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్ష్మీనరసింహస్వామి భక్తులు తమ సొంత నిధులతో వేలాది క్యాలెండర్లు ముద్రించి భక్తులకు పంపిణీ చేయడం చాలా ఆనందదాయకమని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం క్యాలెండర్లను ఉచితంగా అందజేసిన వారికి ఆలయ ప్రధాన అర్చకులు పెంచలయ్య స్వామి ధన్యవాదాలు తెలిపారుఈ కార్యక్రమంలో డి.సత్యనారాయణ మెదహళ్ల భార్గవ్ తో పాటు పలువురు ప్రముఖులు ఆలయ నిర్వాహకులు పాల్గొన్నారు.

# గోటూరు క్రాస్ వద్ద గంజాయి పట్టివేత

## 1.5 కిలోల గంజాయి స్వాధీనం - నలుగురు అరెస్ట్

### యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

### డిఎస్పీ ఉత్తర్వుల మేరకు పోలీసులు హెచ్చరిక






**వల్లూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధి లోని గోటూరు క్రాస్ వద్ద గంజాయి అక్రమ రవాణా జరుగుతోందన్న సమాచారం మేరకు పోలీసులు దాడి నిర్వహించి 1.5 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు, ఈ ఘటనలో నలుగురు నిందితులను అరెస్టు చేసి వారి మీద కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు, పట్టుబడిన నిందితులు కమలాపురం గ్రామానికి చెందిన పోతురాజు ప్రభాస్, మహమ్మద్ ఉస్మాన్‌లు కాగా, గోటూరు గ్రామానికి చెందిన షేక్ సోను, షేక్ షబానా భార్యాభర్తలుగా పోలీసులు గుర్తించారు, నిందితులను న్యాయస్థానం ముందు హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు, రాబడిన సమాచారం మేరకు జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల ప్రకారం డిఎస్పీ ఉత్తర్వుల మేరకు తహసీల్దార్ శ్రీవాణి, ఎక్సైజ్ సీఐ గోపీకృష్ణ సమక్షంలో పోలీసు సిబ్బందితో కలిసి దాడి చేపట్టారు, గంజాయి తరలిస్తూ గోటూరు క్రాస్ వద్ద నలుగురు నిందితులను వల్లూరు ఎస్సై శివ నాగిరెడ్డి పట్టుకుని గంజాయిని స్వాధీనం చేసుకున్నారు, ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో కమలాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ దస్తగిరి మాట్లాడుతూ గంజాయి వంటి మత్తు పదార్థాల వలన ఆరోగ్యం నాశనం అవ్వడమే కాకుండా కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడుతుందని యువత తప్పనిసరిగా ఇలాంటి వాటికి దూరంగా ఉండాలన్నారు, జీవితం ఎంతో విలువైనదని ప్రతి ఒక్కరూ గుర్తించాలి అని తెలిపారు, గంజాయి డ్రగ్స్ వంటి అలవాట్లకు బానిస అయితే జీవితం చీకట్లోకి వెళ్ళిపోతుందని కుటుంబాలు విచ్ఛిన్నమవుతాయి, ఆరోగ్యం దెబ్బతింటుంది చివరకు నేర మార్గంలోకి వెళ్లే పరిస్థితి వస్తుందన్నారు, ఇటువంటి అక్రమ కార్యకలాపాలను ఏమాత్రం సహించబోమని గంజాయి రవాణా నిల్వ విక్రయం చేసిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు, అలాగే వల్లూరు ఎస్సై శివ నాగిరెడ్డి మాట్లాడుతూ ఎక్కడైనా గంజాయి సరఫరా లేదా వినియోగం జరుగుతోందన్న సమాచారం ఉంటే ప్రజలు వెంటనే సమీప పోలీస్ స్టేషన్?కు తెలియజేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని అక్రమాలకు పాల్పడే వారిపై మాత్రం చట్ట పరంగా చర్యలు తీసుకుంటామన్నారు, జీవితం ఎంతో విలువైనది యువత తమ శక్తిని తెలివిని మంచి మార్గంలో వినియోగించుకోవాలన్నారు, చదువు ఉద్యోగం కుటుంబ బాధ్యతలపై దృష్టి పెట్టాలి తప్ప మత్తు పదార్థాల వైపు కాదని గంజాయి వాడటం వల్ల శారీరకంగా మాత్రమే కాదు మానసికంగా కూడా పూర్తిగా నాశనం అవుతారని ఇది ఒక వ్యక్తి సమస్య కాదు, మొత్తం సమాజాన్ని ప్రభావితం చేసే ప్రమాదం అన్నారు, సమాజం మంచిగా ఉండాలంటే పోలీసులకే కాదు ప్రజల సహకారం కూడా అవసరమని కోరారు..

# శ్రీ భద్రకాళి సమేత వీరభద్రస్వామి మహా కుంభ నివేదన

## కరపత్రాలను ఆవిష్కరించిన ఆలయ చైర్మన్



**పులివెందుల, మేజర్‌న్యూస్:** పులివెందుల పట్టణంలోని స్థానిక తూర్పు ఆంజనేయ స్వామి ఆలయ సమీపంలో ఉన్న శ్రీభద్రకాళీ సమేత వీరభద్రస్వామి ఆలయంలో ఈనెల 24వ తేదీ నుండి రెండు రోజులపాటు జరిగే మహా కుంభ నివేదన, స్వామి వారి కళ్యాణం, విశేష పూజలు నిర్వహించారు. సోమవారం స్థానిక శ్రీభద్రకాళీసమేత వీరభద్రస్వామి ఆలయంలో స్వామి మహా కుంభ నివేదన కరపత్రాలను ఆలయ చైర్మన్ గూడూరు గురు ప్రసాద్ ఆలయ కమిటీ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన తెలుపుతూ ప్రతి ఏడాది లాగే ఈ ఏడాది కూడా రథ సప్తమి రెండు రోజుల ముందు వీరభద్రస్వామికి మహా కుంభ నివేదన, కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. 24వ తేదీన భద్రకాళీ సమేత వీరభద్రస్వామి కళ్యాణం నిర్వహించి, అన్నదాన కార్యక్రమం చేపడుతున్నట్లు చెప్పారు సాయంత్రం స్వామివారి గ్రామోత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు. 25వ తేదీన స్వామివారికి ప్రత్యేక పూజలతోపాటు మహా కుంభ నివేదనను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావున భక్తులు ఈ పూజ కార్యక్రమాలలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు బసవరాజు. ఆలయ కమిటీ సభ్యులు ఆంజనేయులు. దర్మిశెట్టి బాబు, వెంకటనారాయణ, సర్వేశ్వరుడు, అల్లం. చిన్న రంగనాయకులు, తోటంశెట్టి హరి, కొంగనపల్లె రవి. సాగర్ బాబు, పెద్ద వీరయ్య, సుబ్రహ్మణ్యం, విజయ్కుమార్, ధనుష్ తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ జర్నలిస్ట్ మృతదేహానికి నివాళులర్పించిన జర్నలిస్టులు



బద్వేల్ మేజర్‌న్యూస్ : బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని మడకలవారిపల్లె చెందిన సీనియర్ జర్నలిస్ట్ రఘురామిరెడ్డి మృతదేహానికి బద్వేల్ ఏపీడబ్ల్యూజే జర్నలిస్ట్ సంఘం సభ్యులు ఆయన స్వగృహమునందు మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏబీడబ్ల్యూజే అధ్యక్షుడుభూమిరెడ్డి వెంకటేష్ కోశాధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ పత్రిక రంగంలో దాదాపుగా 25 సంవత్సరాల నుంచి విధులు నిర్వహిస్తున్నారు అని అదే విధంగా ప్రస్తుతం ఒక దినపత్రికకు ఎండిగా పనిచేయడం విశేషం గత కొద్ది రోజుల కిందట తన సొంత పనుల మీద ప్రొద్దుటూరు నుంచి తన స్వగృహము బయలుదేరుతున్న క్రమంలో వాహనం అదుపుతప్పి పశువులను ఢీకొనగా ఆ కారు ప్రమా దంలో తీవ్రంగా గాయాలపాలై గత కొద్ది రోజుల నుంచి బెంగళూరులో చికిత్స పొందుతూ ఈరోజు మరణించడం చాలా బాధాకరశీ అన్నారు. సోమవారం ఆయన మృతదేహాన్ని తన స్వగ్రామానితో జర్నలిస్టు మిత్రులందరు మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నరసింహ స్వామి ప్రధానార్చకులు పెంచలయ్య స్వామి, ఆంధ్రజ్యోతి రిపోర్టర్ గురు, సాక్షి ఛానల్ జర్నలిస్ట్ రాజన్న,సూర్య ఇన్చార్జి రవికుమార్, టెన్ టీవీ ఛానల్ రిపోర్టర్ సుబ్బారావు 6టీవీ ఛానల్ రిపోర్టర్ శేఖర్ రాయల్ ఉపాధ్యాయ సంఘం నాయకుడు టీచర్ రవిశంకర్ తదితరులు ఆయన మృతదేహానికి నివాళులర్పించారు.

# ఉత్సాహంగా క్రికెట్ టోర్నమెంట్ యువతకు ప్రోత్సాహం

## రూ.3,00,116 విన్నర్ బహుమతి గెలుచుకున్న అట్లూరు క్రికెట్ జట్టు



**అట్లూరు, మేజర్ న్యూస్:** తెలుగు ప్రజల ఆత్మగౌరవం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు 30వ వర్ధంతి సందర్భంగా అట్లూరు మండల టిడిపి నాయకుల ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్‌ను గత వారం రోజుల నుండి నిర్వహించారు. ఈ టోర్నమెంట్ లో 35 క్రికెట్ జట్లు పాల్గొన్నాయి సోమవారం ఫైనల్స్ లో పోటా పోటీగా క్రికెట్ జట్లు తలపడగా అట్లూరు క్రికెట్ జట్టు విజేతగా నిలిచి మొదటి బహుమతి రూ.3,00,116 విరాళాన్ని, ట్రోఫీని దాత రైల్వే కాంట్రాక్టర్, అట్లూరు మండల టిడిపి క్రియాశీల నాయకులు అరవ శ్రీనివాసుల రెడ్డి, బద్వేల్ రూరల్ సీఐ కృష్ణయ్య , అట్లూరు ఎస్సై నాగ కీర్తన చేతుల మీదుగా అందజేశారు రెండవ బహుమతి రూ. 2,00,116 విరాళాన్ని, ట్రోఫీని దాత టిడిపి యువ నాయకులు అనగాని నాగ సుబ్బయ్య , టిడిపి నాయకులు మాచునూరు చెంచిరెడ్డి చేతుల మీదుగా కోనరాజుపల్లె క్రికెట్ జట్టుకు అందజేశారు మూడవ బహుమతి గెలిచిన లింగాలకుంట క్రికెట్ జట్టు కు మాచునూరు మీనాక్షి రెడ్డి చేతుల మీదుగా రూ.1,00,116 నగదు బహుమతిని, ట్రోఫీని అందజేశారు టోర్నమెంట్ లో క్రికెట్ బాగా ఆడినందుకు మ్యాన్ ఆఫ్ ద టోర్నమెంట్ గా ఎంపికైన గోవర్ధన్ కు బద్వేల్ రూరల్ సీఐ కృష్ణయ్య, అట్లూరు ఎస్సై నాగ కీర్తన చేతుల మీదుగా ట్రోఫీని అందజేశారు అనంతరం సీఐ,ఎసచవతీతీచలు మాట్లాడుతూ యువత చదువుతోపాటు క్రీడలు కూడా బాగా ఆడాలన్నారు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తుతో పాటు మంచి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని తెలిపారు క్రీడల వల్ల మానసిక ఉల్లాసం శారీరక దృఢత్వం కలుగుతాయన్నారు క్రీడల్లో గెలుపోటములు సహజమని వాటిని క్రీడా స్ఫూర్తితో స్వీకరించాలని సూచించారు అలాగే క్రీడాకారులకు టోర్నమెంట్ చూడటానికి వచ్చిన ప్రజలకు మధ్యాహ్నం భారీ ఎత్తున భోజనాలను ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ ఇన్చార్జ్ పోతిరెడ్డి రెడ్డయ్య , టిడిపి నాయకులు గురు ప్రసాద్ రెడ్డి, ఓబులాపురం రాజశేఖర్, గంగాధర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి ,సుధాకర్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, సంజీవ్,పొత్తపి నరసింహ, అయ్యవారయ్య, ప్రహ్లాద్ రెడ్డి, బాలిరెడ్డి, జయరామిరెడ్డి, దుగ్గిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మైదుకూరు లో ప్రారంభమైన పశు వైద్య శిబిరాలు

మైదుకూరు మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం పశు పోషకులకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ నిధులు కేటాయించి వారి ఆర్థికాభివృద్ధికి తోడ్పాటు అందిస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 19వ తేదీ నుంచి 31వ తేదీ వరకు ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తున్నారు. సోమవారం మైదుకూరు మండలంలోని ఎన్. ఎర్రబల్లి గ్రామపంచాయతీ నందు పశు ఆరోగ్య శిబిరాలు మైదుకూరు ఇంచార్జ్ ఎడి డాక్టర్ గురివిరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో 8 చూడి పరీక్షలు ,11 పశువులకు గర్భకోశ వ్యాధి చికిత్సలు, 94 దూడలకు నట్టల ముందు, 567 పెద్ద పశువులకు నట్టాల మందు, 48 సాధారణ చికిత్సలు,12274 గొర్రెలు మరియు పొట్టేళ్లకు నట్టల నివారణ మందు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నంద్యాలంపేట పశువైద్యాధికారిని డాక్టర్ కె. శిరీష, ఎహెచ్చవతీతీఃచ లు టి.సృజన్, ఆర్ .మధుసూధన్ రెడ్డి, కె. ప్రవీణ, అటెండర్ మహేష్ మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.



## మత్తు పదార్థాలు వాడకం చట్టరీత్యా నేరం



నందలూరు మేజర్ న్యూస్: జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ వారి ఆదేశాల మేరకు సోమవారం సాయంత్రం ప్రభుత్వ జూనియర్ కళాశాల మరియు ఉన్నత పాఠశాల, నందలూరు నందు "పోలీస్ కళా-జాగృతి బృందం" ఇన్‌చార్జ్ జి.నరసరామ్ బృందంచే 'ఓయువతా... మేలుకో" నాటక ప్రదర్శన ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రాజంపేట గ్రామీణ సిఐ మస్తాన్ మాట్లాడుతూ మత్తుపదార్థాల వాడకంవల్ల వచ్చే ఆరోగ్య సమస్యలు, సమాజంలోని రుగ్మతలు వాటివలన కలిగే అనర్థాల గురించి వివరించారు. నేటిసమాజంలో యువత "డ్రగ్స్"కు దూరంగా ఉండి భవిష్యత్తును కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. నందలూరు ఎస్.ఐ మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ మత్తుపదార్థాలు వాడిన, అమ్మిన, ఆశ్రయం కల్పించిన దానికి తగిన శిక్షలు గురించి తెలియజేశారు. మత్తు పదార్థాల ఆచూకీ తెలిసిన వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1972కి కాల్ చేసి తెలియజేయాలన్నారు. సైబర్ నేరాలు మరియు మహిళా భద్రత, శక్తి-యాప్ పై విద్యార్డులకు వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి మాట్లాడుతూ మీ తల్లిదండ్రులు మీపై పెట్టుకున్న ఆశలను నెరవేర్చి, సమాజానికి మీవంతు ఉపయోగపడాలని హితువు పలికారు. అలాగే నార్కోటిక్స్ ఏఎస్ఐ మల్లయ్య విద్యార్డులచే "యువతా మేలుకో-మత్తు నుండి తేరుకో, డ్రగ్స్ వద్దు- జీవితం ముద్దు, మత్తుపదార్థాలకు దూరంగా ఉందాం- భవిష్యత్తును కాపాడుకుందాం అని నినాదాలు చేయించారు. పోలీసు కళా-జాగృతి బృందం నాటక మరియు పాటల నృత్య ప్రదర్శన విద్యార్థులను విశేషంగా అలరించింది. ఈకార్యక్రమంలో కళాబృంద సభ్యులు ఎస్ఐ సుబ్రహ్మణ్యం, సుశీల, మేషక్ బాబు, ఉదయ్ కుమార్, శ్రీరామ్ కుమార్, మధుసూదన్, కరుణాకర్, కాలేజ్ సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## అతికారి వెంకటయ్యకు ఘన నివాళి



సిద్దవటం మేజర్ న్యూస్ : రాజంపేట నియోజకవర్గ జనసేన సీనియర్ నాయకులు, ప్రముఖ పారిశ్రామిక వేత్త అతికారి వెంకటయ్య (63) ఆదివారం రాత్రి హఠాన్మరణం చెందడంతో సోమవారం పలువురు రాజకీయ ప్రముఖులు ఘనంగా నివాళులు అర్పించారు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ, నియోజకవర్గ ఎమ్మెల్యే అకేపాటి అమర్నాథ్ రెడ్డి, కోడూరు ఎమ్మెల్యే ఆరవ శ్రీధర్, మాజీ ఎమ్మెల్సీ బత్యాల చంగల్రాయుడు, అన్నమయ్య జిల్లా పార్లమెంట్ అధ్యక్షులు సుగువాసి ప్రసాద్ బాబు, రాజంపేట నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి చమర్తి జగన్ మోహన్ రాజు, రాష్ట్ర టీడీపీ అధికార ప్రతినిధి మేడా విజయ్ శేఖర్ రెడ్డి, ఆర్టీసీ మాజీ చైర్మన్ ఎద్దుల సుబ్బరాయుడు, రాష్ట్ర దూదేకుల సంక్షేమ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ వీరభద్రుడు రాష్ట్ర టిడిపి కార్యనిర్వహణ కార్యదర్శి హరి ప్రసాద్ , రాష్ట్ర పంచాయతీ రాజ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కుప్పాల వెంకటసుబ్బయ్య సింగిల్ విండో అధ్యక్షులు దశరథ నాయుడు, నిత్య పూజ కోన చైర్మన్ రాజేంద్రప్రసాద్, కాళహస్తి దేవస్థానం చైర్మన్, రాజంపేట నియోజకవర్గ జనసేన నాయకులు యల్లటూరు శ్రీనివాసులు, సీనియర్ టీడీపీ నాయకులు కదిరి ప్రసాద్, గీతాంజలి పబ్లిక్ స్కూల్ అధినేత రమణ , టిడిపి సీనియర్ నాయకుడు టింబర్ డిపో శ్రీనివాసులు జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధులు కీర్తన, తాతంసెట్టి నాగేంద్ర, మాజీ మార్కెట్ చైర్మన్ సంజీవరెడ్డి, జవహర్ భాష మాజీ సింగిల్ విండో అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి టిడిపి సీనియర్ నేత శ్రీనివాసులు నాయుడు, టిడిపి మండల అధ్యక్షులు రాజశేఖర్ స్థానిక జనసేన, టీడీపీ, వైసీపీ పార్టీల నాయకులు పాల్గొన్నారు అంత్యక్రియలు మంగళవారం ఉదయం 9, గంటలకు జరుగుతాయని కుటుంబీకులు తెలిపారు.

## ఘనంగా సుగవాసి ప్రసాద్ బాబు జన్మదిన వేడుకలు

### - సుగవాసి యువసేన అధ్యక్షులు కంచన రెడ్డిశేఖర్ ఆధ్వర్యంలో సంబరాలు



మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ : కువైట్ (గల్ఫ్) దేశం ఫరవానియా నగరంలో నౌషాద్ హోటల్ నందు ఆదివారం బడుగు,బలహీన,ముస్లిం,మైనార్టీ వర్గాల ఆశజ్యోతి,పేదల పెన్నిధి,నిరంతర ఆశయసాధకుడు రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ బాబు జన్మదిన వేడుకలు సుండుపల్లి మండలం ముడుంపాడు గ్రామం,కందల వాండ్లపల్లి నివాసి సుగ వాసియువసేన అధ్యక్షులు కంచన రెడ్డిశేఖర్ (ఎనచవతీతీచరచవతీతీచ టీడీపీ) ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి కువైట్ టీడీపీ అధ్యక్షుడు మద్దిన ఈశ్వర్ నాయుడు,టీడీపీ ముస్లిం మైనార్టీ నాయకులు ఖాదురున్,గల్ఫ్ జనసేన కన్వీనర్ కంచన శ్రీకాంత్,గల్ఫ్ జనసేన కో-కన్వీనర్ పగడాల అంజనకుమార్,టిడిపి పాలఏకరి కువైట్ అధ్యక్షులు కొండమ్రి శ్రీహరి నాయుడు,బాల రాయల్,ప్రేమ్ రాయల్,కొల్లి ఆంజనేయులు నాయుడు,రమేష్ యాదవ్,డాన్స్ మాస్టర్ వేణు,పెద్ద బలిజ పల్లి సేవా సంఘం అధ్యక్షుడు రాజా,పరమేష్,జిలాన్ బాషా,పరిటాల ట్రస్ట్ అధ్యక్షులు నరసింహ,ఆవుల నాగరాజు,వెంకీ చౌదరి,జలీల్ భాయ్,గురుమూర్తి నాయుడు,వేణుగోపాల్ రాజు,మహబూబ్ బాష్,నారాయణమ్మ,దేవి,మంజు మరియు టీడీపీ,జనసేన నాయకులు వీరమహిళలు చిన్నపిల్లలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అభిమానించే మృదుస్వభావి స్నేహశీలి సేవా గుణం కలిగిన నేత అందర్నీ ఆప్యాయంగా పలకరించె తమ అభిమాన నాయకుడు అయిన సుగవాసి ప్రసాద్ బాబుకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. తదనంతరం టీడీపీ జనసేన నాయకులు పిల్లల సమక్షంలో భారీ కేకు కటింగ్ చేసి సంబరాలు జరుపుకున్నారు. తదనంతరం అతిథులకు మంచి విందు భోజనాలు ఏర్పాటు చేశారు.

## ఘనంగా హిందూ ధర్మ సమ్మేళనం



కలికిరి మేజర్ న్యూస్: కలికిరి మండల కేంద్రంలోని శ్రీ యల్లమ్మ తల్లి ఆలయ ప్రాంగణం వద్ద హిందూ ధర్మ సమ్మేళనం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సోమవారం హిందూ ధర్మ సమ్మేళనం సందర్భంగా ముఖ్యఅతిథిగా శ్రీ శ్రీ కృష్ణానంద సరస్వతి స్వామి ఆశీర్వచన ప్రసంగం చేశారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ అన్నమయ్య జిల్లా బౌద్ధిక్ ప్రముఖ ప్రధాన వక్తగా చంద్రశేఖర్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ఆరచవతీతీచసచవతీతీచస్ 100 సంవత్సర ప్రయాణంలో ఎన్నో ఒడిదుడుకులు తట్టుకొని ఈరోజు ప్రపంచవ్యాప్తంగా సేవా కార్యక్రమాలు చేస్తూ ముందుకు వెళుతుందని అదేవిధంగా విపత్తుల సమయంలో రాష్ట్రీయ స్వయంసేవ సంఘం ముందుండి సేవా కార్యక్రమాలు చేస్తామని తెలిపారు.

ముఖ్య వక్త రోహిత్ కుమార్ అయ్యప్ప స్వామి దేవాలయం చైర్మన్ వారు మాట్లాడుతూ సమాజంలో హిందూ యువకులు మత్తు పదార్థాలకు బానిసలు కాకూడదని దేశం మీద ప్రేమ ధర్మం మీద నిష్ట ఉండాలని యువత అన్ని రంగాల్లో ముందడుగు వేయాలని మార్గదర్శకం చేశారు. మహిళా వక్త డాక్టర్ హిమబిందు మాట్లాడుతూ మనదేశంలో మహిళలు సాంప్రదాయాలు పాటించాలని ఎంతోమంది వీరనారీలు ఆదర్శంగా ఉన్నారని తెలియజేశారు. అదేవిధంగా మనం పర్యావరణం రక్షించుకోవాలని ప్లాస్టిక్ నిషేధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కలికిరి నలుమూలల నుండి దాదాపు 1000మందికి పైగా హిందూ సమ్మేళనం లో పాల్గొని ఉత్సాహంగా జైశ్రీరామ్ నినాదాలతో మారు మోగించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ సామాజిక సమరస్యత రాష్ట్ర కన్వీనర్ చింతపర్తి మహేష్, జిల్లా గోరక్ష హరినాధ ప్రతాప్ రాజు, నితిన్, వెంకట్, శివ, హిందూ ప్రజలు పాల్గొన్నారు.

## అర్జీలను అధికారులు సకాలంలో పరిష్కరించాలి

### - జిల్లా రెవెన్యూ అధికారి మధుసూదన్ రావు



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : మదనపల్లె కలెక్టరేట్లో వచ్చిన అర్జీలను సకాలంలో నాణ్యతతో కూడిన పరిష్కారం చూపాలని డీఆర్వో మధుసూదన్ రావు తెలిపారు. సోమవారం మదనపల్లె కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన పిజిఆరచవతీతీచస్ నందు జిల్లా నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి డీఆర్వో మధుసూదన్ రావు మదనపల్లి సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణితో కలసి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి పీజీఆర్ఎస్ అర్జీలకు సంబంధించి ఉన్నతాధికారులతో సమీక్ష చేస్తున్నారన్నారు. జిల్లా అధికారులు అర్జీలను సకాలంలో పరిష్కరించాలని,ఆయా శాఖల పరిధిలో పిజిఆరచవతీతీచస్ గ్రీవెన్స్ పై ఆడిట్ నిర్వహించాలన్నారు. అర్జీదారులతో నేరుగా మాట్లాడాలని,పెండింగ్ ఆడిట్ పూర్తి చేయాలన్నారు. జిల్లా అధికారులు వారి పరిధిలో ఎలాంటి పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు అర్జీలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుండి 230 అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సర్వే ఏడి భరత్ కుమార్,జిఎస్ డబ్ల్యూ ఎస్.లక్ష్మీపతి, ఆయా శాఖల జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

## వెంకటరమణ కుటుంబసభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్సీ బత్యాల



సిద్ధవటం మేజర్ న్యూస్ : రాజంపేట నియోజకవర్గం సిద్ధవటం మండలం పెద్దపల్లి పంచాయతీ బాకరపేట గ్రామనివాసి టీడీపీ నేత, మాజీ ఉప సర్పంచ్ "పల్లపోతుల వెంకటరమణ" గారు కొద్దిరోజుల క్రితం ఆకస్మికంగా మృతి చెందగా ఈరోజు సోమవారం నాడు వారి ఇంటికి వెళ్ళి వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేసిన మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చంగల్ రాయుడు ఈ కార్యక్రమంలో పలువురు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పశు వైద్య ఆరోగ్య శిబిరాలు



వీరబల్లి మేజర్ న్యూస్ : వీరబల్లి మండల పశువైద్య శస్త్ర చికిత్సలు ఆధ్వర్యం లో మట్లి గ్రామం నందు పశు ఆరోగ్య శిబిరాలు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 43 అవులలో 15 గేదెలలో 23 దుడలకు 324 గొర్రెలు మరియు మేకలలో నత్తలు నివారణ మందు తాగించడం జరిగింది. అలాగే మండలం లోని పశు పోషకులు పశు భీమా పథకం అందుబాటు లో ఉందని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని మండల పశు వైద్యులు డా. డి.గణేష్ తెలిపారు, ఈ కార్యక్రమంలో ప్రాంతీయ పశు వైద్యశాల వెటర్నరీ అసిస్టెంట్ మట్లి చెల్లు గణేష్, వీరబల్లి మండల పశు వైద్య సిబ్బంది మరియు మట్లీ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వరుణ్ తేజ జన్మదిన వేడుకలు



ప్రొద్దుటూరు టౌన్, మేజర్‌న్యూస్: పద్మ విభూషణ్ మెగాస్టార్, పవర్ స్టార్ ఫ్రెండ్ సేవా సమితి మరియు మెగా ఫ్రెండ్స్ వరుణ్ తేజ్ ఫ్రెండ్స్ యూనిట్ ఆధ్వర్యంలో సోమవారం మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ జన్మదిన వేడుకలు స్థానిక అమీర్ సినిమాస్ థియేటర్ నందు ఘనంగా జరిగినాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి అయిన థియేటర్ యాజమాన్యం ఫిరోజ్ ఖాన్ కేక్ కటింగ్ చేసి అభిమానులకు పంచిపెట్టారు. మెగా వరుణ్ తేజ్ ప్రెసిడెంట్ చోటు మాట్లాడుతూ వరుణ్ తేజ్ ఇలాంటి 100 పుట్టిన రోజు రోజులు చేసుకోవాలని మనసారా ఆ దేవుని కోరుకుంటున్నాను అన్నారు. అలాగే ప్రొద్దుటూరు పట్టణ చిరంజీవి అధ్యక్షుడు రామారావు మాట్లాడుతూ మా చిరంజీవి యువత అధ్యక్షులు చైర్మన్ అయినటువంటి నాగబాబు తనయుడు వరుణ్ బాబు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో బాగుండాలని ఆ కుటుంబాన్ని ఆ దేవుడు చల్లగా చూడాలని మనసారా కోరుకుంటున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో మెగా అభిమానులు ప్రవీణ్ , షరీఫ్ టైర్లు , భాషా నెట్టు , బాబురావు మధు చిరు రాయల్ ,నాగేంద్ర, అశోక్ ,ముత్యాల హరీష్, సాగర్ ,చిన్న ,చంద్రధర్, విద్యాసాగర్ ,రాము, సుబ్బరాయుడు, సుబ్రహ్మణ్యం , ఇమామ్ ,రమేష్ ,నంద మెగా శ్యామ్, కేశవ పాల్గొన్నారు.

## శ్రీ వాస్తు కన్స్ట్రక్షన్స్‌ని ప్రారంభించిన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక యర్రగుంట్ల బైపాస్ రోడ్డు సినిహబ్ దగ్గర ఏర్పాటు చేసిన శ్రీ వాస్తు కన్స్ట్రక్షన్స్‌ని సోమవారం ఎమ్మెల్యే నంద్యాల వరద రాజుల రెడ్డి, మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా పాల్గొన్న వారు మాట్లాడుతూ వాస్తు కన్స్ట్రక్షన్స్ వారి ఆలోచన వినూత్నంగా వుందని, ప్లాన్ అప్రూవల్ నుండి బిల్డింగ్ నిర్మాణం, ఇంటీరియర్, వుడ్ వర్క్, తదితర అన్ని పనులు వీరే చేయించడంతో పాటు దూర ప్రాంతాలకు చెందిన వారి కోసం వర్చువల్‌గా చూపించే విధానం కూడా అందుబాటులోకి తేవడం ఆనందకరమన్నారు. ప్రజలు ఆదరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర షేక్ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ ముక్తియార్, నాయకులు బసిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, కౌన్సిలర్ మురళీధర్ రెడ్డి, విజయ భాస్కర్ రెడ్డి, తాటి శ్రీనివాసులు యాదవ్, కొత్తపల్లె పంచాయతీ వార్డు మెంబర్ కొనిరెడ్డి హర్షవర్ధన్, మాజీ టిడిపి పట్టణాధ్యక్షులు ఈ.వి. సుధాకర్ రెడ్డి, ప్రముఖ వ్యాపారవేత్త దండపాణి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబుతోనే రాష్ట్రం అభివృద్ధి

### ఐటిడిపి మండల ప్రెసిడెంట్ జై కుమార్‌యాదవ్



పులివెందుల, మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తోనే రాష్ట్ర అభివృద్ధి చెందుతుందని ఐటిడిపి మండల ప్రెసిడెంట్ జై కుమార్ యాదవ్ అన్నారు. నాపై నమ్మకంతో ఐటీడీపీ మండల ప్రెసిడెంట్ గా నియమించినందుకు జిల్లా అధ్యక్షుడు భూపేష్ రెడ్డి పులివెందుల టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ బిటెక్ రవి తుంగభద్ర హై లెవెల్ చైర్మన్ జోగిరెడ్డికి, ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై నమ్మకంతో నాకు ఈ పదవి ఇచ్చినందుకు పార్టీని బలోపేతం చేసే విధంగా పార్టీ కోసం కష్టపడి పని చేస్తానన్నారు. ఐదు సంవత్సరాల పాటు వైఎసచవతీతీచర్సిపి పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి సీఎంగా ఉన్న పులివెందుల ప్రాంతంలో ఎటువంటి పరిశ్రమలు గానీ ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించే మార్గాలు ఏర్పాటు చేయలేదన్నారు. రాష్ట్ర ప్రజలు కూడా రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ఏమీ చేయలేదని ఆయనను 11 సీట్లకే పరిమితం చేశారన్నారు. రాబోవు 2029 ఎన్నికల్లో కూడా టిడిపి అత్యధిక సీట్లు సాధించి రెండవసారి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడం తద్యం అన్నారు

# వేమన సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా వేమన జయంతి

ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక శివాలయం వీధిలోని సుధా సినిమా హాలు ఎదురుగా ప్రధాన రహదారిలో వెలసిన ప్రజా కవి యోగి వేమన కాంస్య విగ్రహానికి సోమవారం వేమన జయంతి సందర్భంగా వేమన సేవాసమితి అధ్యక్షులు మురు కూటి సూర్యనారాయణ రెడ్డి, గౌరవాధ్యక్షులు డాక్టర్ రెడ్డి డి నాగ దస్తగిరి రెడ్డి, డాక్టర్ వైవీ స్వరూప్ కుమార్ రెడ్డి, డాక్టర్ టి డి వరుణ్ కుమార్ రెడ్డి పూలమాల అలంకరించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేమన రాజ భోగాలను అనుభవించి తనకు తాను పరివర్తన చెంది వైరాగ్యం పొందినాటి సామాజిక పరిస్థితులను సామాజిక రుగ్మతలను అవగాహన చేసుకున్న మనిషిగా సమాజానికి పద్య రూపంలో చైతన్యపూరితమైన నైతిక విలువలతో కూడిన కుటుంబ సంబంధాలు మనిషి జీవన విధానాలను పామరులు సైతం అర్థం చేసుకునే విధంగా సరళమైన సుమధురమైన ఆటవెలది చందస్సుతో కూడిన పద బంధాలను అక్షరమాలలుగా అల్లిన తీరు బహుద ప్రశంసనీయమన్నారు. ఆయన ఒక గొప్ప సంఘసంస్కర్త అని వేమన పద్యాలు భావితరాలకు మార్గదర్శినియమన్నారు. అటువంటి మహానుభావుని కాంస్య విగ్రహాన్ని వేమన సేవా సమితి ఆధ్వర్యంలో సిరిపురి నడిబొడ్డున ఏర్పాటు చేసుకునే అదృష్టం కలిగినందుకు ఆయనను ప్రతి ఏటా స్మరించుకునే భాగ్యాన్ని పొందినందుకు ధన్యులమయ్యామని తెలిపారు. ఈ పరంపర వేమన సేవా సమితి ఆధ్వర్యంలో శాశ్వతంగా కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వేమన సేవా సమితి అధ్యక్షులు ఎం సూర్యనారాయణ రెడ్డి గౌరవ అధ్యక్షులు డాక్టర్ డి నాగ దస్తగిరి రెడ్డి డాక్టర్ వైవి స్వరూప్ కుమార్ రెడ్డి డాక్టర్ టి డి వరుణ్ కుమార్ రెడ్డి రెడ్డి సేవా సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ అట్ల నరసింహారెడ్డి రెడ్డి జనసంఘ జిల్లా అధ్యక్షులు పీవీ సుబ్బారెడ్డి హౌస్ బిల్డింగ్ సొసైటీ మాజీ అధ్యక్షులు రామచంద్రారెడ్డి శివోహం ఉపాధ్యక్షులు ఎంవి నారాయణ రిటైర్డ్ ఆర్టీసీ కండక్టర్ అశ్వత్థ రెడ్డి బంగారు వ్యాపారి ఎం సురేంద్ర నాథ రెడ్డి జన విజ్ఞాన వేదిక కన్వీనర్ ఆరవేటి చంద్రశేఖర రావు తదితరులు పాల్గొన్నారు.



# అక్షరాల అమృతం కురిపించిన కవి.. వేమన

## యోగి వేమన జయంతి వేడుకల్లో డాక్టర్ భూసురపల్లి వెంకటేశ్వర్లు

వై.వి.యు... పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ : అక్షరాల నుంచి అమృతం చిలికించిన కవులలో మొట్టమొదటి వారు వేమన అని రిటైర్డ్ ప్రిన్సిపాల్, కవి, ప్రముఖ పండితులు ,సంగీతకారులు డాక్టర్ భూసురపల్లి వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. యోగివేమనవిశ్వవిద్యాలయంలో వేమన జయంతి వేడుకలను సోమవారం నిర్వహించారు. ఉదయాన్నే విశ్వవిద్యాలయ ప్రాంగణంలోని వేమన విగ్రహానికి ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పద్మ, ప్రిన్సిపల్ ప్రొఫెసర్ టి శ్రీనివాస్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. సాయంత్రం విశ్వవిద్యాలయ ప్రాంగణంలోని అన్నమాచార్య సేనెట్ హాల్లో జరిగిన సదస్సులో వేమన చిత్ర పటానికి డాక్టర్ భూసురపల్లి వెంకటేశ్వర్లు, వై.వి.యూ. అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ చారిత్రక అవసరం కోసం కవిత్వం రాసుకున్న వారు ముగ్గురని వారు తిక్కన, వేమన, గురజాడ అని వెల్లడించారు. కవిత్వం ఒక ఉన్నతమైన నాగరికతకు చిహ్నం అని, సృష్టికి ప్రతిసృష్టి చేయడమే కవిత్వమన్నారు. ఒక హృదయం నుంచి వేరొక హృదయంలోకి ప్రవహించే ధార కవిత్వమని తెలిపారు. వేమన పద్యాలలో సత్యం మాత్రమే కనిపిస్తుందన్నారు. సమాజంలో జరిగే వాటిని మాత్రమే అందరికీ అర్థమయ్యే భాషలో రాశారన్నారు. ఆయన కవిత్వం సూటిగా హృదయానికి హత్తుకునేలా ఉంటుందన్నారు. వేమన రచనలు సాంఘిక అవసరాలని తెలిపారు. తెలుగు భాష ఔన్నత్యాన్ని, మాధుర్యాన్ని ప్రపంచానికి తెలిసిందని, అది బ్రౌన్ వల్ల సాధ్యమైందన్నారు. వేమన ఎక్కడి వారు అనేదానిపై పరిశోధన జరగాల్సి ఉందన్నారు. వేమన పద్యాలు శ్రావ్యంగా ఆలపించి అర్థవంతంగా వివరించారు. వేమన పెద్దగా చదువుకోకపోయిన సమాజాన్ని చదివారన్నారు. జీవితం ఆనందంగా ఉండడమే గొప్ప అని చెప్పిన వ్యక్తి వేమన అన్నారు. విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ మాట్లాడుతూ వేమన మీద విశ్వవిద్యాలయంలో పరిశోధన కేంద్రం ఏర్పాటుకు ప్రయత్నిస్తామన్నారు.వేమన తత్వం పై కోర్సు ఏర్పాటు చేస్తామని ఇక్కడ చదివే ప్రతి విద్యార్థి ఈ కోర్సు




చదివేలా చూస్తామన్నారు. వేమన భావజాలాన్ని ప్రతి ఒక్కరు అనుసరించాలని కోరారు. వేమన జయంతికి కొన్ని లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని మళ్లీ వచ్చే వేమన జయంతికీ పూర్తిచేసేలా చూస్తామని తెలిపారు. వేమన పద్యం వినకుండా నేటి బాల్యం ముందుకు వెళుతోందని బాధపడ్డారు.ప్రిన్సిపల్ ప్రొఫెసర్ టి. శ్రీనివాస్ సభకు అధ్యక్షత వహించి మాట్లాడుతూ వేమన పద్యాలు వినకుండా పెరిగిన తరం ఇప్పటివరకు లేదన్నారు. వేమన పద్యాలు మార్గ దర్శకాలని అభిప్రాయపడ్డారు. అతి సరళమైన భాషలో ఆట వెలది చందస్సు తో సామాన్యుడికి సైతం అర్థమయ్యేలా వేమన పద్యాలు మనకు కనిపిస్తాయన్నారు. తెలుగు శాఖ విభాగాధిపతి ప్రొఫెసర్ ఎంఎం వినోదిని మాట్లాడుతూ వేమన సాహిత్యం వ్యక్తిత్వాలను మెరుగు పరుస్తుందన్నారు. వేమన పై నా పర్యవేక్షణలో ఒక స్కాలర్ పరిశోధన చేస్తున్నట్లు వెల్లడించారు. కీలక ఉపన్యాసం చేయడానికి వచ్చిన డాక్టర్ భూసరపల్లి వెంకటేశ్వర్లను విశ్వవిద్యాలయ ఉపకులపతి, ప్రిన్సిపల్ సత్కరించారు. వేదిక పైకి అతిథులను సహా ఆచార్యులు డాక్టర్ మమత ఆహ్వానించగా, డాక్టర్ అను ప్రసన్న వందన సమర్పణ చేశారు. ఆచార్య శివారెడ్డి అందించిన “వేమన పద్యాలు “ పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు పరిశోధకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్

### పెండ్లిమర్రి ఎస్సై తులసి నాగ ప్రసాద్



పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన పెండ్లి మర్రి పోలీస్ స్టేషన్లో సోమవారం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఎస్సై తులసి నాగప్రసాద్ రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైన శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటా మని అసాంఘిక కార్యకలాపాలు కొనసాగించే వారిపై గట్టి నిఘా పెట్టడం జరిగిందని ప్రతి ఒక్కరు సత్ప్రవర్తనతో ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

## విద్యుత్ ట్రాన్స్ఫారం మరమ్మత్తులు చేస్తూ మృతి చెందిన యువకుడు



పెద్దతిప్ప సముద్రం, మేజర్‌న్యూస్ : పెద్దతిప్ప సముద్రం మండలం నవాబు కోట గ్రామపంచాయతీ లోని గుగ్గిళ్ళ వారి పల్లిలో సోమవారం చేస్తూ ప్రమాదవశాత్తు కిందపడి మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. వ్యవసాయ రైతులకు సంబంధించి విద్యుత్ ట్రాన్స్ఫారం అమర్చడానికి వాటి మరమ్మత్తుల కోసం విద్యుత్ శాఖ ఫీల్డ్ అసిస్టెంట్ పి నారాయణ బయట నుంచి ప్రవేట్ వ్యక్తి రామిరెడ్డి అనే (28)యువకుడుని పిలిపించారు. ఈ క్రమంలో విద్యుత్ ట్రాన్స్ఫారం మరమ్మత్తుల నిమిత్తం విద్యుత్ ట్రాన్స్ఫారంపైకి ఎక్కాడు అక్కడే ఉన్న విద్యుత్ తీగులను గమనించకుండా ఒక్క వైరులో ద్వారా అర్త్ రావడంతో కరెంటు వచ్చిందేమో అనే భయంతో అతను కంగారు పడిపోయి పైనుంచి కింద పడ్డాడు హుటాహుటిన అతనికి బి కొత్తకోట ప్రభుత్వాసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. అయితే అప్పటికే అతను మరణించాడని వైద్యులు పేర్కొన్నారు.

## లింగారెడ్డి పల్లె సర్పంచ్ దౌర్జన్యంగా బోరు వేసినందుకు తాసిల్దార్‌కు ఫిర్యాదు



కలసపాడు మేజర్ న్యూస్ : మండలంలోని లింగారెడ్డి పల్లె పంచాయతీలో ముదిరెడ్డిపల్లి గ్రామంలో సర్వేనెంబర్ 2554,-2ఖలో లింగారెడ్డి పల్లె సర్పంచి అయిన పుల్లం గురమ్మ అను ఆమె రాత్రికి రాత్రే బోరు వేసిందని ముదిరెడ్డిపల్లె ఆయకట్టు చైర్మన్ దాదాన గురివిరెడ్డి తాసిల్దార్ మధురవానికి సోమవారం ఫిర్యాదు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంతకుముందు మా పూర్వీకులు గ్రామ మహిళలకు గౌరవార్థం సొంత నిధులతో అక్కడ బహిర్గమే ఏర్పాటు చేయడం వాస్తవమే కానీ గత కొన్ని సంవత్సరాల దానిని ఎవరు వాడనందున మళ్లీ మేము మా సొంత పనులకు మేం వినియోగించుకుంటున్నాము కానీ సర్పంచి గత ఐదు సంవత్సరాల నుంచి మా ఊరికి గాని ఏమి చేయలేదని అడగగా నామీద కక్షతో మా భూమిలో దౌర్జన్యంగా ఆక్రమించుకోవాలని చూస్తున్నారు మా పూర్వీకులు ఊరి కోసం మా స్థలాలు పశువుల హాస్పిటల్ గాని అంగన్వాడి కేంద్రం గానీ వాటర్ ప్లాంట్ కు కూడా స్థలం ఇవ్వడం జరిగింది మేము ఆ ఒక్క విషయం అడిగినందుకు మా మీద కక్షతో మా భూమిలో దౌర్జన్యంగా ఆక్రమించుకోవాలని వారు చూస్తున్నారని తాసిల్దార్ మధురవానికి ఫిర్యాదు చేశారు మాకు ముదిరెడ్డిపల్లి గ్రామాన్ని సందర్శించి మాకు న్యాయం చేయవలసిందిగా కోరుచున్నాము అనంతరం తాసిల్దార్ మధురవానికి వినతిపత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో బైరెడ్డి రామ్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశు ఆరోగ్య శిబిరాలు సద్వినియోగం చేసుకోండి

**- కానగూడూరు పశువైద్యాధికారి డాక్టర్ రవీంద్రారెడ్డి**



దువ్వూరు, మేజర్ న్యూస్ : దువ్వూరు మండల వ్యాప్తంగా జరుగుతున్న పశు వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కానగూడూరు పశువైద్యాధికారి డాక్టర్ సిద్ధి రవీంద్రారెడ్డి తెలిపారు.సోమవారం దువ్వూరు మండలంలోని చిన్న సింగనపల్లె గ్రామపంచాయతీలో పశు ఆరోగ్య శిబిరాలు కానగూడూరు పశు వైద్యాధికారి డాక్టర్ సిద్ధి రవీంద్రారెడ్డి అద్వర్యం లో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ శిబిరం లో 16 పశువులకు గర్భకోశవ్యాధులకు చికిత్స, 75దూడలకు నట్టల నివారణమందులు, 62సాదారణ చికిత్స, 731గొర్రెలుడమేకలకు నట్టల నివారణ మందులను పంపిణీ చేశారు. అలాగే పశు భీమా, లింగ నిర్దారణ వీర్యం గురించి రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పశు వైద్యశాల సిబ్బంది,పాడి రైతులు, జీవాల సంరక్షకులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ పోటీల్లో రాయల్స్ టీం గెలుపు



వేంపల్లె మేజర్ న్యూస్: సంక్రాంతి సంబరాల్లో భాగంగా వేంపల్లె ప్రీమియర్ లీగ్ సీజన్-5 ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ పోటీల్లో స్థానిక గాజులపేట ప్రాంతానికి చెందిన రాయల్స్ టీం గెలుపొందినట్లు ఆ టీం కెప్టెన్ పసుపులేటి గణేష్ వెల్లడించారు. సోమవారం హోరాహోరీగా సాగిన ఈ పోటిల్లో రాయల్స్ టీం, ప్రత్యర్థి టీంపై 19 పరుగుల తేడాతో గెలుపొంది సత్తాచాటింది. కెప్టెన్ పసుపులేటి గణేష్ తో పాటు టీం సభ్యులు బుల్లెట్ సాయి, శివ, అరుణ్, రామయ్య, వినోద్ లను స్థానికులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పసుపులేటి బాబు, జయరాములు, నారాయణ, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ మహా శోభాయాత్రకు సంఘీభావంగా భారీ బైక్ ర్యాలీ

**ర్యాలీలో టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి**



కడప రూరల్ మేజర్ న్యూస్: కడప నగరంలో ఈనెల 21, 22న అత్యంత వైభవంగా జరగనున్న సీతారాముల కళ్యాణం, శ్రీరామ మహా శోభాయాత్రకు సంఘీభావంగా నగరంలో సోమవారం భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అప్సర సర్కిల్ నుండి పలు కూడళ్ల ద్వారా చిన్న చౌక్ ఆంజనేయ స్వామి దేవస్థానం వరకు కొనసాగింది. కాసాయ వస్త్రంపై అయోధ్య రాముని ముద్రించిన జెండాలు చేతపట్టుకుని యువత, రామ భక్తులు, టిడిపి నాయకుల జై శ్రీరామ్ నినాదాలతో నగరం మార్మోగింది. ముందుగా టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకోవడంలో ఇటువంటి యాత్రలు కీలకమని, భక్తి భావంతో నిర్వహించే శ్రీరామ మహా శోభాయాత్రను విజయవంతం చేయాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు.

## ఆదమరిస్తే అంతే



పులివెందుల మేజిన్ న్యూస్: పులివెందుల మండల పరిధిలోని ఎర్రబల్లె పంచాయితీలోని ఎర్రబల్లె గ్రామ సమీపంలో ఉన్న సచివాలయం వెనుక వైపు ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఉండడంతో ప్రమాదం పొంచి ఉంది. ట్రాన్స్ఫార్మర్ తక్కువ ఎత్తులో ఉండడంతో పాటు పక్కనే ఇల్లులు కూడా ఉండడంతో వారు తీగలు కట్టుకొని తడి బట్టలు అక్కడే వేలాడదీస్తూ ఉన్నారు. ఏమాత్రం అదమర్చిన అంతే సంగతులు అధికారులు స్పందించి ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ను ఎత్తులో అమర్చవలసిన అవసరం ఎంతైనా ఉంది. నిర్లక్ష్యం చేస్తే ప్రమాదం జరిగే అవకాశం ఉంది అందువల్ల అధికారులు వెంటనే స్పందించి ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ను ఎత్తులో అమర్చాలని ప్రజలు కోరుతున్నారు

## సమస్యలు పరిష్కారం కోసమే రెవెన్యూ క్లినిక్‌లు



పులివెందుల మేజర్ న్యూస్: రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసమే కూటమి ప్రభుత్వం రెవెన్యూ క్లినికు లు పులివెందుల నియోజకవర్గ ఇన్చార్జ్ బీటెక్ రవి అన్నారు. సోమవారం పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయం ఆవరణంలో రెవెన్యూ క్లినిక్ సమావేశం నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల రెవెన్యూ సమస్యలను వారి ముంగటనే పరిష్కరించే లక్ష్యంతో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. గత వైఎసచవతీతీచర్సిపి ప్రభుత్వ హయాంలో రెవెన్యూ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైంది అన్నారు. అర్హులైన పేదలకు పట్టాదారు పాసుపుస్తకా లు అందక భూములు రిసర్వే పేరుతో అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని విమర్శించారు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వ్యవస్థలను ప్రక్షాళన చేస్తూ ప్రజలు కార్యాలయం చుట్టూ తిరిగే పని లేకుండా అధికారులే ప్రజల వద్దకు వచ్చేలా ఈ రెవెన్యూ క్లినిక్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.. రెవెన్యూ క్లినిక్ వచ్చిన భూ వివాదాలు ముటేషన్లు వారసత్వ హక్కులు ఇతర భూ సంబంధిత సమస్యలపై అక్కడక్కడే అధికారులతో చర్చించి సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు రెవెన్యూ సేవలో ఎక్కడ అవినీతికి తావు లేకుండా పారదర్శకమైన పాలన అందించడమే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లక్ష్యమన్నారు. ప్రతి అర్జున్ని క్షుణ్ణంగా పరిశీలించి సాంకేతిక కారణాలతో ఏ ఒక్క పేదవాడికి అన్యాయం జరగకూడదని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో తుంగభద్ర ప్రాజెక్ట్ హై లెవెల్ కెనాల్ చైర్మన్ జోగి రెడ్డి రాష్ట్ర డైరెక్టర్ మహబూబ్ బాషా పులివెందుల ఎంపీటీసీ విశ్వనాథరెడ్డి పులివెందుల మండల సీనియర్ నాయకుడు పుష్ప నాథ్ రెడ్డి తాసిల్దార్ నజీర్ అహ్మద్ రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు

## శ్రీ భద్రకాళి సమేత వీరభద్రస్వామి మహా కుంభ నివేదన



పులివెందుల మేజర్ న్యూస్: పులివెందుల పట్టణంలోని స్థానిక తూర్పు ఆంజనేయ స్వామి ఆలయ సమీపంలో ఉన్న శ్రీభద్రకాళీ సమేత వీరభద్రస్వామి ఆలయంలో ఈనెల 24వ తేదీ నుండి రెండు రోజులపాటు జరిగే మహా కుంభ నివేదన, స్వామి వారి కళ్యాణం, విశేష పూజలు నిర్వహించారు. సోమవారం స్థానిక శ్రీభద్రకాళీసమేత వీరభద్రస్వామి ఆలయంలో స్వామి మహా కుంభ నివేదన కరపత్రాలను ఆలయ చైర్మన్ గూడూరు గురు ప్రసాద్ ఆలయ కమిటీ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన తెలుపుతూ ప్రతి ఏడాది లాగే ఈ ఏడాది కూడా రథ సప్తమి రెండు రోజుల ముందు వీరభద్రస్వామికి మహా కుంభ నివేదన, కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. 24వ తేదీన భద్రకాళీ సమేత వీరభద్రస్వామి కళ్యాణం నిర్వహించి, అన్నదాన కార్యక్రమం చేపడుతున్నట్లు చెప్పారు సాయంత్రం స్వామివారి గ్రామోత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు. 25వ తేదీన స్వామివారికి ప్రత్యేక పూజలతోపాటు మహా కుంభ నివేదనను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావున భక్తులు ఈ పూజ కార్యక్రమాలలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు బసవరాజు. ఆలయ కమిటీ సభ్యులు ఆంజనేయులు. దర్మిశెట్టి బాబు, వెంకటనారాయణ, సర్వేశ్వరుడు, అల్లం. చిన్న రంగనాయకులు, తోటంశెట్టి హరి, కొంగనపల్లె రవి. సాగర్ బాబు, పెద్ద వీరయ్య, సుబ్రహ్మణ్యం, విజయ్కుమార్, ధనుష్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రోచ్ఛారణల మధ్య ధ్వజారోహణ కార్యక్రమం..



తంబళ్లపల్లె, మేజర్ న్యూస్: తంబళ్లపల్లె మండలంలోని కోసువారిపల్లెలో వెలసిన శ్రీ ప్రసన్న వెంకటేశ్వర ఆలయం లో బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం అర్చకులు వైభవోపేతంగా ధ్వజారోహణ కార్యక్రమం నిర్వహించారు. ఉదయం శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు, స్నపన తిరుమంజనం నిర్వహించారు. అనంతరం మంగళ వాయిద్యాలు, అర్చకుల మంత్రోచ్ఛారణల మధ్య ధ్వజారోహణ కార్యక్రమం నిర్విఘ్నంగా సాగింది. సాయంత్రం స్వామివారి ప్రత్యేక పూజలు నిర్వహించి పల్లకి ఉత్సవం నిర్వహించి ఆలయ మాడవీధులలో స్వామివారిని ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా రాత్రి హరికథ కాలక్షేపం, భజన కార్యక్రమాలు, స్వామివారి సంకీర్తనలు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలను వందలాదిగా భక్తులు హాజరై స్వామి వారి పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో టిటిడి అర్చకులు కృష్ణస్వామి, రమేష్ స్వామి , ఆలయ సిబ్బంది కృష్ణమూర్తి, నగేష్, మురళి, భక్తులు పాల్గొన్నారు.

# స్వర్గీయ ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా కూటమి పాలన

### - మాజీ సీఎం వర్ధంతి వేడుకల్లో టిడిపి నేత సుకుమార్ బాబు



మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ : కారణజన్ముడు,యుగ పురుషుడు,పేదల పెన్నిధి,అన్న నందమూరి తారక రామారావు 30వ వర్ధంతిని పురస్కరించుకొని పుంగనూరులో విశ్రాంత విజిలెన్స్ డిఎస్పి,సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు సుకుమార్ బాబు ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సంక్షేమం మరియు అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగిస్తూ ముందుకు సాగుతోందన్నారు.కూటమి పాలనలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజలకు భరోసా ఇవ్వడంతోపాటు గత ప్రభుత్వం అవలంబించిన ప్రజా వ్యతిరేక విధానాలను పూర్తిగా మారుస్తూ ప్రజలకు భద్రత కల్పిస్తున్నారని చెప్పారు.అటు రాజకీయం,ఇటు సినీ వినీలాకాశంలో ధృవతారగా వెలిగి,అజేయుడైన అన్న ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రంలో సుపరిపాలన సాగుతోందని పేర్కొన్నారు.ఎన్టీఆర్ చరిత్రను గుర్తుకు తెచ్చేలా తెలుగు వారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు తెలుగుదేశం ప్రభుత్వంలో కిలో రెండు రూపాయల బియ్యం,సామాజిక భద్రతా పింఛన్లు,పక్కా ఇళ్ల నిర్మాణం,రైతుకు విద్యుత్,మండల వ్యవస్థతో స్థానిక స్వపరి పాలన,ఆడబిడ్డలకు ఆస్తిలో హక్కు,రాయలసీమకు సాగు,తాగునీటి ప్రాజెక్టులు తీసుకు వచ్చి,సంక్షేమ అభివృద్ధి పథకాలతో చరిత్ర గతిని మార్చిన మహనీయుడు ఎన్టీఆర్ మనకు ఆదర్శమన్నారు.ఆయన ఆశయాలను స్మరించు కుంటూ కూటమి ప్రభుత్వ పాలనలో ప్రతి ఇంటికి అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందిస్తున్నామని,కావున ప్రజలు ప్రభుత్వానికి అండగా నిలవాలని ఆకాంక్షించారు.

## నేడు ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం



రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్: రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం మంగళవారం నాడు నిర్వహిస్తు న్నట్లు అభివృద్ధి కమిటీ కన్వీనర్ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మీప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమం రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ తో పాటు సభ్యులు కూడా హాజరుకావాలని ఆయన తెలిపారు. గతంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో కార్పొరేట్ తరహాలో లేబర్ వార్డును ప్రారంభించడం జరిగింది. మంగళవారం జరిగే అభివృద్ధి కమిటీ సమావేశంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనున్నారని ఆయన తెలిపారు.

## ఉపాధి హామీ పనిదినాలు పెంపు.. ఎపీడి. నంద కుమార్ రెడ్డి.



తంబళ్లపల్లె, మేజర్ న్యూస్: తంబళ్లపల్లె మండలంలో వి.బి.జీ రాంజీ పథకంలో ఉపాధి హామీ పనులు వేగవంతం చేయాలని ఉపాధి హామీ సిబ్బంది పి డ్వామా ఎపీడీ నందకుమార్ రెడ్డి ఆదేశించారు. సోమవారం ఆయన ఉపాధి హామీ పనులపై రికార్డులు పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేటి నుండి ఉపాధి హామీలో ఇంకుడు గుంతలు, ట్రెంచీలు, ఇండ్ల వద్ద వాటర్ హార్వెస్టింగ్, నీటి నిలువ పనులు చేపట్టాలని సూచించారు. మండలంలోని మారుమూల గ్రామాలలో మట్టి రోడ్ల నిర్మాణాలకు ప్రతిపాదనలు పంపామని దీంతోపాటు నీతో పాటు అక్కమ్మచెరువు సుందరీ కరణ పనులపై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చర్యలు చేపడతామన్నారు. నేటి ప్రభుత్వం 125 రోజులు పని దినాలు పెంపు, వారం రోజుల కే బిల్లుల చెల్లింపు, పాత బకాయిలు చెల్లింపు చేపట్టిన విషయాన్ని ప్రజలకు అవగాహన కల్పించి పనులు ఊపందుకునేలా ఉపాధి హామీ సిబ్బంది కృషి చేయాలన్నారు. ఈ సమీక్షలో ఏపీవో అంజనప్ప, ఈసీ మహేష్, టిఏలు సుజాత, పుష్పకుమారి, బాలగంగాధర్,భూదేవిలు పాల్గొన్నారు.

# రైతులు ఉచిత పశు వైద్య శిబిరాన్ని వినియోగించుకోండి..డాక్టర్ విక్రంరెడ్డి



తంబళ్లపల్లె, మేజర్ న్యూస్: తంబళ్లపల్లె మండలంలోని కుక్కరాజుపల్లి, రెడ్డికోట పంచాయతీలలో సోమవారం ఉచిత వైద్య శిబిరాలను ఏడి డాక్టర్ సుమిత్ర ప్రారంభించారు.రాష్ట్ర ప్రభుత్వం తో పాటు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత పశు వైద్య శిబిరాలకు విశేష స్పందన లభిస్తున్నట్లు మండల పశువైద్యాధికారి డాక్టర్ విక్రమ్ రెడ్డి తెలిపారు. . వైద్య శిబిరాలలో 216 పశువులకు బూటాక్స్ పిచికారి, 42 పాడి పశువులకు గర్భకోశ వ్యాధులకు చికిత్స, 128 పశువులకు నట్టల నివారణ మందులు తాపించడం జరిగింది. ఈ సందర్భంగా ఏడి డాక్టర్ సుమిత్ర మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రామాలలో ఈనెల 19వ తేదీ నుండి 31వ తేదీ వరకు ఉచిత పశువైద్య ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని పాడి రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ పశువులకు వైద్య పరీక్షలు, చికిత్సలు, సలహాలు, సూచనలు తీసుకోవాలని సూచించారు. అనంతరం ఉచిత పశు వైద్య ఆరోగ్య శిబిరాల గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సహాయకులు హేమాపతి, దేవేంద్ర, శిరీష, గోపాలమిత్ర లు శేఖర్, సురేష్, పాడి రైతులు పాల్గొన్నారు.

## రేస్ వాహనాలను ప్రారంభించిన ఎస్పీ ధీరజ్ కునుబిల్లి



మదనపల్లె,మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లా కేంద్రం మదనపల్లెకి రిమోట్ ఏరియా కమ్యూనికేషన్ ఎన్హాన్స్ మెంట్ (రేస్) ద్విచక్ర వాహనం ఒకటి మరియు ఫోర్ వీలర్ ఒకటి ఏర్పాటు చేయడం జరిగింది.సోమవారం ఈ వాహనాలను డీఎస్పీ కార్యాలయంలో ఎస్పీ ధీరజ్ కనుబిల్లి లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల ప్రాంతాలలో విపత్తులు సంభవించినప్పుడు మరియు ప్రమాదాలు చోటు చేసుకున్నప్పుడు లేదా నెట్వర్క్ లేని ప్రాంతాలలో సహాయక చర్యలకు ఈ వాహనాలు దోహదపడతాయన్నారు.మదనపల్లి పట్టణ ప్రాంతాలలో బందోబస్తు ఏర్పాటు చేసినప్పుడు మరియు పాదయాత్రలో కమ్యూనికేషన్ చేయటానికి వీలుగా ఉంటుందన్నారు.నెట్వర్క్ లేని ఏరియా ప్రాంతాల్లో పది కిలోమీటర్ల పరిధిలో మాచారాన్ని తొందరగా చేరవేసేందుకు ఉపయోగపడుతుందని తెలియజేశారు.అనంతరం పూజచేసి పచ్చ జెండా ఊపి వాహనాలను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ వెంకటాద్రి,డి.ఎస్.పి మహేంద్ర,టూ టౌన్ సిఐ రాజారెడ్డి,వన్ టౌన్ సిఐ మహమ్మద్ రఫీ,తాలూకా సిఐ కళా వెంకటరమణ,సిఐ చంద్రశేఖర్,కమ్యూనికేషన్ సిఐ మురళీధర్ రాజు,ఆర్.ఐ పెద్దయ్య,ఎస్.ఐ గాయత్రి మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా మహాకవి యోగివేమన జయంతి



బి.కొత్తకోట,మేజర్ న్యూస్: వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం మహాకవి యోగి వేమన జయంతిని ఘనంగా జరుపుకున్నారు.ఇందులో భాగంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు యన్.క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రజాకవి,తాత్వికుడు,సంఘసంస్కర్త,మానసిక శాస్త్రవేత్త యోగివేమన గారిబోధనల్లో - సత్యమే మార్గంగా మానవత్వమే మతంగా సమానత్వమే ఆశయంగా కుల,మత భేదాలకు అతీతంగా మూఢవిశ్వాసాలతో విభేదంగా బుద్ధి,శుద్ధి కర్మ ఫలం ప్రధానంగా వారితత్వం ప్రతి తరానికి ఆదర్శమని కొనియాడారు.1816 సి.పి బ్రౌన్ 18 సంవత్సరాల శ్రమతో సేకరించారని 1910 హోవర్ట్ క్యాంబెల్ లోకకవిగా విశ్వవ్యాప్తం చేశారని యోగివేమన కీర్తి,తెలుగు ప్రజల ఆస్తి,నిరంతర స్ఫూర్తి అని పేర్కొన్నారు.

# పదిమంది పేకాట రాయుళ్లు అరెస్ట్



చిట్వేలి మేజర్ న్యూస్ : పేకాట పై చిట్వేలు పోలీసులు బహిరంగ ప్రదేశాలపై ప్రత్యేక నేహా పెట్టారు. సోమవారం, చిట్వేలి మండల పరిధిలోని గట్టుమీద పల్లె ,గ్రామాన తూర్పు వైపు ఖాళీ స్థలంలో పదిమంది వ్యక్తులు పేకాటా ఆడుతున్నారన్న సమాచారం తెలుసుకున్నా ఎస్సై వినోద్ కుమార్, సిబ్బందితో కలిసి మెరుపు దాడి చేశారు. పదిమంది పేకాటరాయుళ్లను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి 12200 నగదు స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై వినోద్ కుమార్, మాట్లాడుతూ చిట్వేలి మండల వ్యాప్తంగా పేకాట, కోడి పందాలు, గ్రామాలలో అసాంఘిక కార్యకలాపాలు చేసే వారిపై ప్రోత్సహించే వారిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. మండల వ్యాప్తంగా ఎక్కడైనా ఎలాంటి కార్యక్రమాలు జరుగుతున్నాయని ప్రజల దృష్టికి వస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజల కు ఆయన విజ్ఞప్తి చేశారు. పేకాట స్థావరం పై దాడులు చేసిన వారిలో హెడ్ కానిస్టేబుల్ శంకర్ నాయక్, కానిస్టేబుల్ రమేష్, ఏవి రమణయ్య, సుధాకర్ రాజు, చంద్రశేఖర్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## 57 పశువులకు వివిధ రకాల వైద్య పరీక్షలు



సుండుపల్లి మేజర్ న్యూస్ : సుండుపల్లి మండల పరిధిలోని చిన్న గొల్లపల్లి గ్రామంలో పాడి ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. శిబిరంలో మొత్తం 57 పశువులకు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. పశు వైద్య నిపుణులు వివరాలను తెలియజేస్తూ మొత్తం 35 మంది రైతులు ఈ కార్యక్రమం ద్వారా ప్రయోజనం పొందారని చికిత్స పొందిన పశువుల్లో 13 వంధ్యత్వ సమస్య ఉన్న పశువులకు ప్రత్యేక చికిత్స అందించగా, ఏడు పశువులకు కృత్రిమ గర్భధారణ ఇంజక్షన్స్ చేశారు, మరో 9 పశువులకు గర్భం నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు, వ్యాధి నిరోధక చర్యలో భాగంగా 36 పెద్ద పశువులకు 17 దూడలకు నట్టల నివారణ మందులు వేయడం జరిగింది అలాగే గ్రామంలోని 436 గొర్రెలు, మేకలకు ఆరోగ్య పరిక్షలు నిర్వహించి అవసరమైన సూచనలు ఇచ్చారు. అనంతరం రైతులకు తెలియజేస్తూ తమ పశువుల ఆరోగ్యంపై నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఇలాంటి ప్రభుత్వ వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బస్సు సంవర్ధక సహాయ సంచికలు డాక్టర్ విజయకుమార్, మండల పశువైద్య లు రవికుమార్, అంబులెన్స్ డాక్టర్ గణేష్, ఎల్ ఎస్ ఏ రమణ, పశువైద్య సిబ్బంది, వెలుగు సిసి శంకర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## వేమన యువజన సంఘం ఆధ్వర్యంలో జయంతి వేడుకలు



చిట్వేలి మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో చిట్వేలి గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో బ్రాహ్మణ వీధి వేమన యువజన సంఘం ఆధ్వర్యంలో యోగివేమన జయంతి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. సోమవారం, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చిట్వేలి గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ చోడవరం ఉమామహేశ్వర్ రెడ్డి, పాల్గొన్నారు. యోగివేమన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగివేమన తెలుగులో ఒక ప్రసిద్ధి కవి అన్నారు. ఆయన రచించిన వేమన శతకం అనే కవిత తెలుగు సాహిత్యంలో ఒక మహోన్నత రచనగా పరిగణించబడుతుందన్నారు. వేమన ఒక సాధారణ కుటుంబంలో జన్మించారని ఆయన తల్లిదండ్రులు కుమార కృష్ణప్ప , వెంకమాంబ, వేమన తన వయస్సులో సన్యాసం స్వీకరించి తపస్సు యోగాభ్యాసం చేశారన్నారు. ఆయన తన కవిత్వం ద్వారా సామాజిక ఆధ్యాత్మిక విలువలను ప్రచారం చేసిన మహోన్నతమైన వ్యక్తి అని తెలియజేశారు. అనంతరం బ్రాహ్మణ వీధి యువజన సంఘం నాయకులు యోగివేమనను కొని ఆడారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు దండ్ల వాగు శ్రీనివాసులు, తోట వెంకటేష్, పి నరసింహులు, వేమన యువజన సంఘం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ పశు ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోండి

**- సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి వెల్లడి**



మదనపల్లె,మేజర్ న్యూస్ : ఈనెల 19 నుండి 31 వరకు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న జాతీయ పశు ఆరోగ్య శిబిరాలను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి పేర్కొన్నారు.సోమవారం మదనపల్లె కలెక్టరేట్లోని పిజిఆరచవతీతీచస్ హాల్ నందు పశుసంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో రూపొందించిన జాతీయ పశు వ్యాధి నియంత్రణ గోడ పత్రికలను సబ్ కలెక్టర్,డిఆరచవతీతీచ మధుసూదనరావుతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ పశువులకు సకాలంలో టీకాలు వేయించడం ద్వారా వ్యాధులను అరికట్టవచ్చునన్నారు.అన్నమయ్య జిల్లాలో ఈనెల 19 నుండి 31 వరకు పశు వులకు దూడలకు,సన్న జీవాలకు నట్టల నివారణ మందులు ఉచితంగా త్రాపించబడతాయని,గొర్రెలు మేకలకు ఉచితంగా బొబ్బ వ్యాధి చీడపారుడు,చిటుక,నీలి నాలుక,వంటి వ్యాధులకు వ్యాధి టీకాలు ఉచితంగా అందించడంతోపాటు వ్యాధులకు టీకాలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.ఈ టీకాలు,మందులను రైతులందరూ వినియోగించడం ద్వారా పశువులకు వచ్చే వ్యాధులు నివారించుకోవచ్చని సూచించారు.శాస్త్రీయ పశు యాజమాన్య పద్ధతులు,పశువిజ్ఞానంపై నిర్వహించే అవగాహన సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.గోకులాల పై అవగాహన,సంచార పశు ఆరోగ్య సేవాకేంద్రాలు నిర్వహించబడతాయని,పశు బీమా పథకం అమలు,పశు కిసాన్ క్రెడిట్ కార్డు తదితర అంశాలపై అవగాహన కల్పిస్తారన్నారు.రైతులందరూ ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిఆరచవతీతీచ మధుసూదనరావు,జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి గుణశేఖర్ పిళ్ళై,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదల గుండె చప్పుడు స్వర్గీయ ఎన్టీఆర్

### కొనియాడిన సీనియర్ నాయకులు నందకుమార్



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : మాజీ ముఖ్యమంత్రి,ఆంధ్ర ప్రజల ఆరాధ్యదైవం,ప్రముఖ హీరో స్వర్గీయ నందమూరి తారక రామారావు నిరుపేదల గుండె చప్పుడు అని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నందకుమార్ పేర్కొన్నారు.ఆదివారం రాత్రి ఎన్టీఆర్ 30వ వర్ధంతిని పురస్కరించుకొని మదనపల్లి పట్టణం,స్థానిక ఎన్టీఆర్ సర్కిల్లో నందమూరి తారక రామారావు విగ్రహానికి నందకుమార్ పూలమాల వేసి ఘన నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఎన్టీఆర్ గొప్పతనాన్ని ఆయన వివరించారు.ఒకపక్క సినీరంగాన్ని అనేక సంవత్సరాలపాటు అగ్ర కథానాయకుడిగా కొనసాగి,ఆ తర్వాత రాజకీయాల్లో ప్రవేశించి ముఖ్యమంత్రి ఆయన ఘనత ఆయనకే దక్కుతుందని తెలిపారు.ఈరోజు పేద ప్రజలు సొంత నివాస గృహం,సంక్షేమ కార్యక్రమాలు అందుకుంటున్నారంటే ఎన్టీఆర్ కారణమని తెలిపారు.ఎన్టీఆర్ స్ఫూర్తితో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజారాజక పాలన అందిస్తున్నారన్నారు.అంతేకాకుండా తెలుగుదేశం పార్టీని దిగ్విజయంగా ముందుకు నడిపిస్తున్నారని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు నాదెండ్ల అరుణ్ తేజ,రాజంపేట పార్లమెంట్ టిడిపి నాయకులు యాలగిరి దొరస్వామి నాయుడు,చీకలుబైలు సర్పంచ్ ప్రభాకర్,పసుపులేటి శ్రీనివాసులు,కళిశం ప్రకాష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ విద్యారణ్య గురుకులంలో వేమన జయంతి ఉత్సవాలు.



కలకడ మేజర్ న్యూస్: అనంతపురం జిల్లా వేమన ఫౌండేషన్ వారు, వేమన జయంతి సందర్భంగా, శ్రీవిద్యారణ్య గురుకులం, కె బాటవారిపల్లి ,కలకడలో వేమన పద్య పోటీలను నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమంలో అత్యధిక పద్యాలు చెప్పిన మొదటి ముగ్గురు అయినటువంటి బి.దీక్షిత్ ప్రథమ బహుమతి .నందకుమార్ రెడ్డి ద్వితీయ బహుమతి .బి తేజ తృతీయ బహుమతిగా ఎంపికైన వీరికి మొమెంటో ,సర్టిఫికెట్ వేమన పద్య పుస్తకాలు పాఠశాల కరస్పాండెంట్ వీరం నాయుడు చేతులమీదుగా తెలుగు పండితులు శ్రీ బ్రహ్మయ్య ఆధ్వర్యంలో అందివ్వడం జరిగింది .ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ , ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు . విద్యార్థినీ ,విద్యార్థులు పాల్గొని వేమన జయంతిని ఘనంగా నిర్వహించారు.

## ప్రజలతో మమేకమవుతున్న ఎమ్మెల్యే షాజహాన్ బాషా



మదనపల్లె,మేజర్ న్యూస్ : మదనపల్లి పట్టణం కుమారపురం,శివాలయం రోడ్డు,సొసైటీ కాలనీ నందు ఎమ్మెల్యే షాజహాన్ బాషా వివిధ శాఖల అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించారు.సోమవారం ఆయన వార్డులో ఇంటింటికి వెళ్లి తాగునీరు సక్రమంగా వస్తున్నది లేనిది విచారించారు.అదేక్రమంలో ఎన్నిరోజులకు ఒక పర్యాయం నీరు వదులుతున్నారో అడిగి తెలుసుకున్నారు.అంతే కాకుండా స్థానికంగా తిష్టవేసిన ఏదేని సమస్యలు ఉన్నాయోనని ప్రజలను అడిగి తెలుసుకుని వాటిని త్వరగా పరిష్కరించాలని ఆయాశాఖల అధికారులకు సూచించారు.అనంతరం కదిరి రోడ్డు నందు టిప్పు సుల్తాన్ మైదానంలో జరుగుతున్న పనుల పురోగతి,కల్వర్టుల నిర్మాణం,పెద్ద సిమెంట్ కాలువల పనులను మున్సిపల్ కమిషనర్,ట్రాన్స్ కో డిఈతో కలిసి పరిశీలించారు.ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంలో భాగంగా అవసరం వున్న మేరకు మరికొన్ని కాలువలు మంజూరు చేయాలని మున్సిపల్ కమిషనర్ కు ఎమ్మెల్యే ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రమీల,ట్రాన్స్ కో డిఈ,మండల సర్వేయర్,తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## హత్యరాల టెంకాయల వేలం ఎనిమిది లక్షలు,,




రాజంపేట రూరల్, మేజర్ న్యూస్ హత్యరాల శ్రీ కామాక్షి త్రేతేశ్వర స్వామి ఆలయంలో టెంకాయల వేలం ఎనిమిది లక్షల 30 వేల రూపాయలకు పూల తాతారావు పాడుకున్నారు. శివరాత్రి సందర్భంగా టెంకాయల వేలం పాటను నిర్వహించగా తాతారావు వేలంపాటలో అత్యధిక ధరకు పాడి అవకాశాన్ని దక్కించుకున్నారు. అలాగే స్వామివారి హుండీ లెక్కింపు జరగగా 1,21, 344 రూపాయలు స్వామి వారి హుండీ లో భక్తుల ద్వారా లభించింది. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు, ధర్మకర్తలు పర్యవేక్షణలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

## మా విలువైన స్థలాన్ని దౌర్జన్యంగా ఆక్రమించాలని చూస్తున్నారు

**- ఎస్పీ ధీరజ్ కునుబిల్లికి బాధితురాలు అమరావతి వినతి**



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : దౌర్జన్యంగా తమ విలువైన స్థలాన్ని ఆక్రమించాలని చూస్తున్నారని మదనపల్లె మండలం,వేంపల్లె పంచాయతీ,బండకాడపల్లెకి చెందిన పొన్న సహదేవ భార్య పొన్న అమరావతి పేర్కొన్నారు.ఈ మేరకు సోమవారం ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదిక (పీజీఆరచవతీతీచస్) నందు అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా అమరావతి మాట్లాడుతూ ఏప్రిల్ 25,2011వ తేదీన పొన్నిటీపాళ్యం పంచాయతీ సర్వే నెంబర్ 10-1,11-1లో ప్లాట్ నెంబర్ (4) 229.77 చదరపు గజాల స్థలాన్ని మంత్రి ఈశ్వర్ రెడ్డి అనే వ్యక్తి నుండి కొనుగోలు చేశామన్నారు.అయితే ఇటీవల కాలంలో మా పక్క స్థలం యజమానులు బుక్యా శ్రీనివాసులు నాయక్ ఆయన కుమారులు బి.ఉమామహేశ్వర నాయక్ (సర్వేయర్),బాలు నాయక్ అనువారు తాము ఇంటి నిర్మాణం చేసుకోవాలని,మీ స్థలంలో ఇంటి నిర్మాణ సామాగ్రిని నిలువ చేసుకుంటామని కోరగా తాము అంగీకరించామన్నారు.వారు ఇంటి నిర్మాణం పూర్తి చేసుకున్నారని,ఇదే అదునుగా భావించి మా స్థలాన్ని ఖాళీ చేయకుండా ఇసుకను నిలువ ఉంచుకుంటున్నారన్నారు.మా స్థలంలో ఇసుకను ఖాళీ చేసి శుభ్రం చేయాలని వారిని కోరగా దుర్భాషలాడుతూ దాడులకు ప్రయత్నించారన్నారు.అంతేకాకుండా మా స్థలంలోకి వారి అనుచరులను తీసుకువచ్చి మమ్మల్ని ప్రవేశించకుండా అడ్డుకుంటున్నారన్నారు.ఆ స్థలం తాము నిర్ణయించిన ధరకు విక్రయించి వెళ్లిపోవాలని లేనియెడల మీపై ఎస్సీ ఎస్టీ కేసులు బనాయిస్తామని బెదిరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఉమామహేశ్వర నాయక్ (సర్వేయర్) రెవెన్యూ రికార్డులు ఎలా తారుమారు చేయాలో తనకు తెలుసునని,నీకు దిక్కు ఉన్నచోట చెప్పుకోండని,మాకు రాజకీయ నాయకుల అండ ఉందని హెచ్చరిస్తున్నారని వాపోయారు.మా స్థలంలో తరచూ మద్యం సేవిస్తూ టెంట్లు వేసి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారన్నారు.శ్రీనివాసులు నాయక్ వారి అనుచరుల నుండి మాకు ప్రాణహాని ఉందని వారిపై కఠిన చర్యలు తీసుకుని,మా స్థలాన్ని వారి ఆక్రమణ నుండి కాపాడి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## దీని-ఇస్తిమా సభల ఏర్పాట్లను పరిశీలించిన శ్రీనివాసరెడ్డి



కడప రూరల్ మేజర్ న్యూస్: ఈ నెల 23, 24, 25 అత్యంత వైభవంగా జరగనున్న దీని-ఇస్తిమా మహా సభల ఏర్పాట్లను టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి , టీడీపీ కడప జిల్లా అధ్యక్షులు భూపేష్ రెడ్డి అధికారులతో కలిసి సోమవారం పర్యవేక్షించారు.

ఈ భారీ ఆధ్యాత్మిక కార్యక్రమానికి హాజరయ్యే ముస్లిం సోదరులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండాలని, సంబంధిత అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను పర్యవేక్షించారు. తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్, భద్రతా పరమైన అంశాలపై అధికారులకు పలు సూచనలు చేశారు. మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే ఈ ఇస్తిమా కార్యక్రమం దిగ్విజయంగా జరగాలని వారు ఆకాంక్షించారు.ఈ పరిశీలనలో స్థానిక నాయకులు, సంబంధిత శాఖల అధికారులు మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# సేవా రంగంలో అగ్రగామిగా నిలుస్తుంది మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్



**ప్రొద్దుటూరు టౌన్, మేజర్‌న్యూస్ :** స్థానిక ఉప్పగు నందు నివాసం ఉంటున్న బత్తల సుబ్బయ్య అనే వృద్ధుడు అనారోగ్యం చేత మరణించగా అంతిమ సంస్కరణలు చేయడానికి బంధువులు ఎవరు ముందుకు రాకపోవడంతో ఫోన్ ద్వారా మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ సుబహాన్ ను సంప్రదించగా వారు వెంటనే స్పందించి సోమవారం హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఇటువంటి గొప్ప కార్యక్రమానికి చేయూత అందించిన ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు, టౌన్ ప్రెసిడెంట్ సుబాహన్, వైస్ ప్రెసిడెంట్ మునీంద్రా కృప అగ్ని షారోన్ ట్రస్ట్ సభ్యులు సుమన్ బాబు, సురేష్, ప్రసన్న కుమార్, పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించి అంత్యక్రియలను పూర్తి చేశారు. చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు మాట్లాడుతూ సమాజంలో ఎవరూ లేని వారికి కూడా గౌరవప్రదమైన అంతిమ సంస్కారాలు జరగాలని ఉద్దేశంతో ఈ సేవా కార్యక్రమం చేపట్టామని వారు తెలిపారు. మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ నిరంతరం ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపడుతూ, అవసరంలో ఉన్న వారికి అండగా నిలుస్తుందని ఫౌండేషన్ సభ్యులు పేర్కొన్నారు. మా శ్రీ అమ్మ శరణాలయం లోని వృద్ధులకు సహాయం చేయదలచిన ఎవరైనా దాతలు ఉంటే ఈ నెంబర్లను సంప్రదించ వలసిందిగా కోరారు 82972 53484, 9182244150.

# దాల్చిన చెక్క వల్ల ఆరోగ్య ప్రయోజనాలు

## చాల వ్యాధులను కంట్రోల్ చేస్తాయి



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** దాల్చిన చెక్క.. మసాలా దినుసుల్లో ఇది కూడా ఒకటి..ప్రతి వంటింట్లోనూ తప్పక ఉంటుంది. వంటకాల తయారీలో ఎక్కువగా ఉపయోగి స్తుంటాం. ఇది ఆహారానికి ప్రత్యేక రుచిని అందిస్తుంది. దాల్చిన చెక్క శరీరానికి చాలా మేలు చేస్తుంది. దాల్చిన చెక్కలో యాంటీ ఆక్సిడెంట్ గుణాలు అధికంగా ఉంటాయి. నోటి ఆరోగ్యం నుంచి గుండె ఆరోగ్యం వరకు దాల్చిన చెక్క వల్ల కలిగే ప్రయోజనాలేంటో ఇక్కడ తెలుసుకుందాం. దాల్చిన చెక్కలో యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు అధికంగా ఉంటాయి. దీని వలన ఇన్ఫ్లమేషన్ తగ్గుతుంది. పాలీఫినాల్స్ వంటి యాంటీ ఆక్సిడెంట్లు దాల్చిన చెక్కలో ఉంటాయి. దీని వలన వాపు వంటి సమస్యలు తగ్గుతాయి. ఇవి కణాలను ఆరోగ్యంగా ఉంచుతాయి. దాల్చిన చెక్కలో యాంటీ బాక్టీరియల్ గుణాలు ఎక్కువగా ఉంటాయి. దీనిలో సిన్నమాల్డిహైడ్ నూనె బ్యాక్టీరియల్, ఫంగల్ ఇన్ఫెక్షన్లను దూరం చేయడం సహాయపడుతుంది. దాల్చిన చెక్కలో యాంటీ వైరల్ గుణాలు అధికంగా ఉంటాయి. ఇన్ఫ్లుయెంజా, దోమల ద్వారా వచ్చే వైరల్ జ్వరాల నుంచి రక్తణలో దాల్చినచెక్క సహాయపడుతుంది. దాల్చిన చెక్క గుండె ఆరోగ్యాన్ని మెరుగుపర్చడంలో సహాయపడుతుంది. క్రమం తప్పకుండా దాల్చినచెక్క తీసుకోవడం వల్ల ట్రై గ్లిజరాయిడ్స్ తగ్గుతాయి. దాల్చిన చెక్కలో ప్రీబయోటిక్ లక్షణాలు ఉంటాయి. ఇవి జీర్ణ ఆరోగ్యాన్ని మెరుగుపర్చడంలోసహాయపడతాయి. దాల్చిన చెక్కను తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు కంట్రోల్ అవుతాయి. షుగర్ రోగులు దాల్చినచెక్క తీసుకుంటే మంచిది. రక్తపోటును కంట్రోల్ చేయడంలో దాల్చిన చెక్క సహాయపడుతుంది. దాల్చినచెక్కను తీసుకుంటే రక్తపోటు తగ్గుతుంది. హైబీపీతో బాధపడేవారు దాల్చినచెక్క తీసుకుంటే మంచిది. దాల్చిన చెక్కను వివిధ రూపాల్లో తీసుకుంటే దీర్ఘకాలిక సమస్యలు తగ్గుతాయి. దంతాల నొప్పిని తగ్గించడంలో, నోటి బ్యాక్టీరియా పెరుగుదలను అదుపు చేయడంలో దాల్చినచెక్క సాయపడుతుంది. దాల్చిన చెక్క తీసుకుంటే దుర్వాసన తగ్గుతుంది. దాల్చిన చెక్కను తింటే మలబద్దకం, అజీర్తి తగ్గుతాయి.

# కామ్రేడ్ చంద్రశేఖర్ బోస్ స్ఫూర్తితో ఎల్ఐసిని బలోపేతం చేస్తాం

### ఎల్ఐసి ఉద్యోగుల సంఘం కడప డివిజన్ ప్రధాన కార్యదర్శి రఘునాథరెడ్డి

### విదేశీ, ప్రైవేటు బీమా కంపెనీలకు వ్యతిరేకంగా పోరాడాలి-ఎల్ఐసి ఉద్యోగుల సంఘం కడప డివిజన్ సంస్థాపక కార్యదర్శి ఖాదర్ భాష



కడప సిటీ, మేజర్‌న్యూస్ : జనవరి 16న 104 సంవత్సరాల వయసులో అసువులు బాసిన అఖిల భారత బీమా ఉద్యోగుల సంఘం వ్యవస్థాపక నేత చంద్రశేఖర్ బోస్ స్ఫూర్తితో ఎలచవతీతీచసి సంస్థను బలోపేతం చేస్తామని ఎల్ఐసి ఉద్యోగుల సంఘం కడప డివిజన్ ప్రధాన కార్యదర్శి రఘునాథ్ రెడ్డి అన్నారు. స్థానిక ఎల్ఐసి డివిజనల్ కార్యాలయావరణలో తమ ప్రియతమ నేత చంద్రశేఖర్ బోస్‌కి నివాళులర్పించి, జీవిత బీమా జాతీయకరణ దినోత్సవం సందర్భంగా ఎలచవతీతీచసి ఉద్యోగులు ప్రతిజ్ఞ చేశారు. యూనియన్ అధ్యక్షుడు అవధానం శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రఘునాథరెడ్డి మాట్లాడుతూ ఎలచవతీతీచసి జాతీయకరణ కోసం, వేతన స్కేల్ల ప్రామాణికరణ కోసం, ప్రైవేటీకరణకు, ఎలచవతీతీచసి స్ప్లిట్ కు వ్యతిరేకంగా, ఎఫ్డిఐ కి వ్యతిరేకంగా ఇలా అన్ని పోరాటాలకు చంద్రశేఖర్ బోస్ మార్గదర్శకత్వం వహించారని అన్నారు. ఎల్ఐసి ఉద్యోగుల సంఘం కడప డివిజన్ సంస్థాపక కార్యదర్శి ఖాదర్ భాష, పెన్షనర్ల సంఘం మాజీ కార్యదర్శి శంకర్రావు మాట్లాడుతూ. ప్రస్తుత ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాల కారణంగా త్వరలో దేశంలోకి పూర్తి స్థాయి విదేశీ కంపెనీల ప్రవేశం జరగనుందని అన్నారు. ఎలచవతీతీచసి ని ముక్కలు చేయాలన్న దుర్బుద్ధి కూడా ఈ ప్రభుత్వానికి ఉందని అన్నారు. ప్రజల విశ్వాసాన్ని నిలుపుకొని రెండు దశాబ్దాలుగా మార్కెట్ లీడర్ గా ఎలచవతీతీచసి ఉందని, ఇదే విశ్వాసాన్ని పెంచుకొని మార్కెట్లో ఎల్ఐసి ఆధిపత్యం కొనసాగేలా ఉద్యోగులు పని చేయాలని అన్నారు. సీనియర్ డివిజనల్ మేనేజర్ రవికుమార్, మార్కెటింగ్ మేనేజర్ శ్యామసుందర్రావు, పర్సనల్ మేనేజర్ సత్య శ్రీనివాస్, ఆఫీస్ సేవల మేనేజర్ సత్య ప్రసాద్ కూడా శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో అన్ని తరగతుల ఉద్యోగ సంఘాల నాయకులు మహేశ్వర్ రెడ్డి, అక్బర్ బాషా, శ్రీకృష్ణ, వారిజాతమ్మ, పర్వీన్, ఖాన్, కిషోర్ తదితరులు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో సంఘాల నాయకులు రాజు, సాదక్, కుమార్, చిన్నయ్య, వసుప్రద, శ్రీనివాసులు, అయ్యవారు రెడ్డి, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# లెక్కల వారి పల్లె ఉన్నత పాఠశాలలో వేమన జయంతి వేడుకలు



**మైదుకూరు, మేజర్‌న్యూస్:** మైదుకూరు మండలం లెక్కలవారి పల్లి గ్రామంలో సోమవారం ఉదయం లెక్కల వారిపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కే నరసింహులు ఆధ్వర్యంలో ప్రజాకవి యోగివేమన చిత్రపటానికి పూలమాల అలంకరించి వేమన జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కే నర్సింహులు తెలుగు పండిట్ రామిరెడ్డి ఉపాధ్యాయులు ప్రొద్దుటూరు రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ వేమన సేవా సమితి ప్రధాన కార్యదర్శి గజ్జల వెంకటేశ్వర్ రెడ్డి లు మాట్లాడుతూ వేమన రాజభోగాలను అనుభవించి తనలో కలిగిన వైరాగ్యం ప్రభావం చేత నాటి సామాజిక పరిస్థితులను అవగాహన చేసుకుని దిగంబరుడుగా మారి పిల్లలు పెద్దలు పండితులు పామరులు సైతం సులభంగా నేర్చుకునేలా శాశ్వతంగా గుర్తించుకునేలా ఆట వెలది చందస్సులో సరళమైన పదాల పొందికతో సామాజిక రుగ్మతలను ఎండగడుతూ నైతిక విలువలతో కూడిన నీతిని ప్రబోధిస్తూ తన నోటి వెంట జాలువారిన పదాల కూర్పుతో ఆవిష్కరించబడిన పద్యాల సంచికే వేమన శతకంగా నాటితరం నేటితరం భావితరాలకు మార్గదర్శినియంగా ఆచరణీయంగా విదేశీ భాషలలోకి సైతం సిపి బ్రౌన్ గారిచే టచుమా చేయబడి విశ్వ వ్యాప్తంగా విరాజిల్లు చున్నాయని చెప్పుటలో ఏమాత్రం సందేహం లేదు ప్రజా కవి యోగి వేమన జయంతిని మన పాఠశాలలో జరుపుకొని భావి సమాజ నిర్మాతలైన విద్యార్థినీ విద్యార్థులలో స్ఫూర్తిని నింపే అదృష్టం మనకు కలిగినందుకు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నామని అటువంటి మహనీయుల జీవన చిత్రాన్ని భవిష్యత్ తరాలకు అందజేయడం మన బాధ్యతగా భావిస్తున్నామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే నరసింహులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పి రాజశేఖర్ రెడ్డి, సాదిక్, మహమ్మద్,రామిరెడ్డి,శ్రీనివాస్, బి మనోహర్ రెడ్డి,గజ్జల వెంకటేశ్వర రెడ్డి, ఓబులేసు, అరుణ, రమాదేవి, లక్ష్మీదేవి, చంద్రకళ, వి మాధవి లత మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# అక్రమంగా ఇటుకల వ్యాపారం

## ప్రభుత్వ ఆదాయానికి గండి.. పట్టించుకోని అధికారులు



**వీరబల్లి మేజర్‌న్యూస్:** మండల కేంద్రంతో పాటు కొందరు వ్యాపారులు ప్రభుత్వానికి కట్టాల్సిన బకాయి బిల్లులు కట్టకుండా తమ వ్యాపారాలు మాత్రం యధేచ్చగా నడుపుకుంటున్నారు. మండలంలో కొన్ని చోట్ల వద్ద సిమెంట్ ఇటుక తయారీ వ్యాపారం మూడు పూవులు.. ఆరు కాయలుగా వ్యాపా రం నిర్వహిస్తున్నారు. సిమెంట్ ఇటుక తయారీకి కావలసిన ఇసుక వాగు నుండి అక్రమంగా తరలించుకొని వ్యాపారం ఎంతో కాలంగా వ్యాపారం యదేచ్ఛగా కొనసాగిస్తున్నారు. ఇసుక ఏదైనా ఎలాంటి అనుమతులు లేకుండా ట్రాక్టర్ల సహయంతో అక్రమంగా తరలించుకొని వ్యాపారం నిర్వహిస్తున్నారు. దీనిని అధి కారులు చూసి చూడనట్టుగా వ్యవరిస్తున్నారు. మండలంలోని ప్రతి గ్రామంలోని చిన్న వ్యాపారులు పెద్ద వ్యాపారులు కిరాణా దుకాణాలు, మాంసాహార దుకా ణాలు, హోటళ్ళు, ఇలా ఏ వ్యాపారులైన గ్రామ పంచాయతీ నుండి లైసెన్స్ తీసు కోవాలి. వీరబల్లి మండలంలో గ్రామ పంచాయతీలలో లైసెన్స్ లేకుండానే వ్యా పారాలు యదేచ్ఛగా నడుపుతున్నారని ప్రజల అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని రైస్ మిల్ యజమానులు సరైన సమయానికి ట్యాక్సు చెల్లించక పోవడం, పెట్రోల్ బంక్ యజమానులు సంవత్సరాల నుండి గ్రామపంచాయతీ కట్టవలసిన ట్యాక్స్ డబ్బులు కట్టక పోవడం, క్రషర్ మిషన్స్ (కంకర మిషన్స్) యజమానులు ప్రభుత్వానికి కట్టాల్సిన రుసుము చెల్లించ కుండా వ్యాపారాలు మాత్రం యదేచ్ఛగా నడుపుతున్నారు. వాళ్ళు కట్టకపోవడానికి అధికారుల నిర్లక్షమే అని కొందరు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. వ్యాపారులు నిర్వహిస్తున్న బడా పారిశ్రామిక వేత్తల నుండి రావలసిన డబ్బులు రాబట్టి ప్రభుత్వానికి సహకరించాలని కొందరి అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# జనసేనపార్టీ నాయుకులు వెంకటయ్య భౌతిక కాయానికి నివాళులు అర్పించిన ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్



**రైల్వేకోడూరు, మేజర్‌న్యూస్:** రాజంపేట నియోజకవర్గం సిద్దవటం పట్టణ వాస్తవ్వులు జనసేన పార్టీ సీనియర్ నాయకులు, ప్రముఖ పారిశ్రామికవేత్త మరియు రాజంపేట పార్లమెంట్ సమన్వయకర్త అతికారి కృష్ణ అన్న అతికారి వెంకటయ్య మరణించారని తెలుసుకొని వారి భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన లిప్రభుత్వ విప్ రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ అనంతరం వారి కుమారుడు రాజంపేట జనసేన ఇంచార్జి దినేష్‌ని మరియు కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి తాతం శెట్టి నాగేంద్ర , ఎన్డీఏ కూటమి నాయుకులు పాల్గొన్నారు.

